1 St Year Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers

సంపుటి : 2 సంచిక : 241 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 30 జూలై 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 241 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 30 July 2025 PAGES : 8 PRICE : 3/-

# ఏనుగులు సంచరించే ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి



- గ్రామస్తులతో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి ముందస్తుసమాచారం ఇవ్వాలి
- అటవీ శాఖ సిబ్బంది ఆయా గ్రామాల్లో నిరంతర పర్యవేక్షణ చేయాలి
- అటవీ శాఖ ఉన్నతాధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జులై 29)

చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఏనుగులు గుంపులు గుంపులుగా సంచరిస్తున్న క్రమంలో అటవీ శాఖ సిబ్బంది గ్రామాలలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. అటవీ శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ఏనుగుల గుంపుల సంచారం, పంట పొలాలను ధ్వంసం చేయడం, ఏనుగుల దాడిలో ఇటీవల ఒక రైతు దుర్మరణంపై సమీక్షించిన వివరాలను అధికారులు మంగళవారం వెల్లడిరచారు. చంద్రగిరి నియోజకవర్గం పరిధిలో ఏనుగుల గుంపు తిరుగుతూ పొలాలు ధ్వంసం చేసిన ఘటనపై అధికారులు వివరాలు అందించారు. 11 ఏనుగులు (ఇందులో నాలుగు ఏనుగులు పిల్లలు) ఒక గుంపుగా తిరుగుతూ కళ్యాణి డ్యామ్ సమీపంలోని సత్యసాయి ఎస్టీ కాలనీ దగ్గర పొలాలు, తోటలు తొక్కివేశాయని వివరించారు. డ్రోన్ ద్వారా ఏనుగుల గుంపు కదలికలను పరిశీలిస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఏనుగులు ఎటువైపు వెళు న్నాయి అనేది పరిశీలించడానికి డ్రోన్ టెక్నాలజీ వినియోగిస్తున్న క్రమంలో... అవి వెళ్ళే అవకాశం ఉన్న మార్గాల్లోని గ్రామాల వారీగా అప్రమత్తం చేయడంలో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. గ్రామాలవారీగా వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి వాటికి ఎప్పటికప్పుడు ముందస్తు హెచ్చరికలు పంపించాలని ఆదేశించారు. ఏనుగుల కదలికలు, హెచ్చరిక సందేశాలు పంపించడాన్ని డి.ఎఫ్.ఓ. కార్యాలయాలు, పి.సి.సి.ఎఫ్. కార్యాలయం పర్యవేక్షించాలన్నారు. వీటితోపాటు ఏనుగుల గుంపు పొలాల మీదకి రాకుండా, అటవీ ప్రాంతంలోకి పంపించే చర్యలను పకడ్బందీగా చేపట్టాలని స్పష్టం చేశారు.

## ఉగ్రవాదుల ఏరివేతలో ‘సిందూర్, మహాదేవ్’లది కీలక పాత్ర – ప్రధాని మోదీ

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 29)

ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి హోంమంత్రి అమిత్ షా లోక్‌సభలో చేసిన ప్రసంగంపై ప్రధాని మోదీ స్పందించారు. ఉగ్రవాదులను ఏరివేయడంలో ఆపరేషన్ మహాదేవ్, ఆపరేషన్ సిందూర్ ఆపరేషన్లు కీలక పాత్ర పోషించాయని స్పష్టం చేశారు. వీటి గురించి హోంమంత్రి సుదీర్ఘ వివరణ ఇచ్చారని అన్నారు. దేశ భద్రతపై భరోసా కల్పించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఆయన తన ప్రసంగంలో సవివరంగా చెప్పారంటూ ట్వీట్ చేశారు.



అంతకుముందు ఇదే అంశంపై లోక్‌సభలో అమిత్ షా ప్రసంగిస్తూ ప్రతిపక్షాల తీరుపై ధ్వజమెత్తారు. అసలు దేశం అభివృద్ధి చెందకపోవడానికి, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ ఉనికికి నెహ్రూనే కారణమని ఆరోపించారు. 1948లో భారత సైనిక దళాలు పీవోకేను చేజిక్కించుకునే స్థానంలో ఉన్నప్పటికీ అప్పటి ప్రధాని ఏకపక్షంగా కాల్పుల విరమణ ప్రకటించడం వల్ల ఆ అవకాశం చేజారిపోయిందన్నారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ కూడా నెహ్రూ చర్యలను వ్యతిరేకించారని గుర్తు చేశారు.తూర్పు పాకిస్థాన్ విమోచన యుద్ధం సమయంలోనూ పీఓకేను దక్కించుకునే అవకాశం వచ్చినప్పటికీ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని చేజార్చుకుందని అమిత్ షా పేర్కొన్నారు. అంతేకాకుండా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్ శాశ్వత స్థానాన్ని పొందకపోవడానికి కూడా నెహ్రూనే కారణమన్నారు. ఆయన నిర్ణయాల -మిగతా 2లో

## ఒప్పందంపై సంతకం చేశాక పూర్తి బాధ్యత మాదే



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 29)

ఏపీ-సింగపూర్ బిజినెస్ సమాఖ్య రోడ్ షోలో మంత్రి లోకేశ్

ఈనాడు, అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి వచ్చే పారిశ్రామికవేత్తలు ఒకసారి ఒప్పందంపై సంతకం చేశాక ఆ ప్రాజెక్టు పూర్తి బాధ్యత తమదేనని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఆ ప్రాజెక్టును తమదిగా భావించి అన్ని అనుమతులు, సౌకర్యాలు కల్పిస్తామని వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్ – సింగపూర్ బిజినెస్ ఫోరం, సీఐఐ భాగస్వామ్య సమ్మిట్ రోడ్ షోలో “పట్టణ ప్లానింగ్ గవర్నెన్స్, పట్టణ మౌలిక సదుపాయాల్లో సింగపూర్ సహకారాన్ని ఏపీ ప్రభుత్వం కోరుకుంటోంది. రాష్ట్ర విభజన తర్వాత 2014లో చంద్రబాబు విజ్ఞప్తి మేరకు.. ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా సింగపూర్ ప్రభుత్వం అమరావతికి మాస్టర్ ప్లాన్ అందించింది. 974 కి.మీ. సువిశాల తీర ప్రాంతం ఉన్న ఏపీలో ఐటీ, ఎలక్ట్రానిక్స్, డాటా సెంటర్స్, గ్రీన్ ఎనర్జీ, ఫిన్‌టెక్, బయో టెక్నాలజీ వంటి రంగాల్లో పెట్టుబడులకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయి. ఆదిత్య మిత్తల్‌తో కేవలం ఒక్క జూమ్ కాల్ సంభాషణతో భారత దేశంలోనే అతిపెద్దదైన ఆర్సెలార్ మిత్తల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు అంగీకరించారు. మా ప్రభుత్వంపై ఉన్న నమ్మకానికి ఇదొక నిదర్శనం.రెన్యూ పవర్ సంస్థ ఇండియాలోనే అతిపెద్ద హైబ్రిడ్ పునరుత్పాదక విద్యుత్తు ప్లాంట్ పనులను అనంతపురం జిల్లాలో ప్రారంభించింది. ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ -మిగతా 2లో

## త్వరలోనే యాప్... తప్పు చేసిన వారికి సినిమా చూపించడం ఖాయం: జగన్ వార్నింగ్

తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో పీఏసీ మీటింగ్
హాజరైన జగన్
త్వరలోనే కొత్త యాప్ తీసుకువస్తున్నట్టు జగన్ ప్రకటన
వేధింపులకు గురైన వారు ఫిర్యాదు చేయొచ్చని సూచన



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 29)

తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ (పీఏసీ) సమావేశంలో వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్ ఆసక్తికర ప్రకటన చేశారు. త్వరలో పార్టీ తరఫున ఒక మొబైల్ యాప్‌ను తీసుకువస్తున్నామని, ప్రభుత్వ వేధింపులు లేదా అన్యాయాలకు గురైన వారు ఈ యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చని ఆయన వెల్లడించారు.జగన్ మాట్లాడుతూ, “త్వరలోనే -మిగతా 2లో

## ఆగస్టు 25 నుంచి 31 వరకు స్మార్ట్ రేషన్‌కార్డుల పంపిణీ: ఏపీ మంత్రి నాదెండ్ల

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 29)

రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 25 నుంచి 31 వరకు స్మార్ట్ రేషన్‌కార్డులు పంపిణీ చేయనున్నట్లు ఏపీ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. అక్రమాలకు ఆస్కారం లేకుండా క్యూఆర్ కోడ్‌తో ఈ కార్డులను రూపొందించినట్లు తెలిపారు. మంగళవారం మీడియాతో మంత్రి మాట్లాడారు.“కొత్తగా 9లక్షల మందికిపైగా రేషన్‌కార్డులు మంజూరు చేస్తున్నాం. రాష్ట్రంలోని 29,796 రేషన్ షాపుల్లో ప్రతినెలా 1 నుంచి 15 వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 8 వరకు రేషన్ సరఫరా చేస్తున్నాం. ఐదేళ్లలోపు, 80 ఏళ్లు దాటిన వారికి ఈకేవైసీ అక్కర్లేదు”అని మంత్రి నాదెండ్ల తెలిపారు.



## వాడీవేడీ చర్చ.. ఖర్గేకు జేపీ నడ్డా క్షమాపణలు

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 29)

ఆపరేషన్ సిందూర్ పై రాజసభ్యలోనూ వాడీవేడీ చర్చ జరిగింది. ఈ క్రమంలో రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున ఖర్గే పై సభాపక్ష నేత జేపీ నడ్డా అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం తీవ్ర వాగ్వాదానికి కారణమైంది. దీంతో అధికార, విపక్ష సభ్యుల చప్పుళ్లతో సభ కొద్దిసేపు దద్దరిల్లింది. చివరకు తన వ్యాఖ్యలను నడ్డా వెనక్కి తీసుకొని, క్షమాపణ చెప్పడంతో సభ సద్దుమణిగింది.

పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్‌పై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దాదాపు గంటపాటు ప్రసంగించారు. ఈ క్రమంలో ప్రధాని మోదీ పైనా తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఖర్గే ప్రసంగం ముగిసిన వెంటనే స్పందించిన నడ్డా.. కాంగ్రెస్ అధ్యక్షుడు ‘మానసిక సమతుల్యత’ కోల్పోతున్నారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మోదీపై ఖర్గే చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.దీంతో నడ్డా చర్యలను తీవ్రంగా తప్పుపట్టిన విపక్షాలు క్షమాపణ చెప్పాలంటూ బల్లలు చరుస్తూ ఆందోళన చేపట్టాయి. అనంతరం ఖర్గే కూడా మాట్లాడుతూ.. ఎన్డీయే ప్రభుత్వంలో తాను గౌరవించే మంత్రుల్లో నడ్డా కూడా ఒకరని, అయినప్పటికీ తనపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం శోచనీయమన్నారు. వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండు చేశారు. వెంటనే కేంద్ర మంత్రి నడ్డా స్పందిస్తూ.. ఇప్పటికే తన మాటలు వెనక్కి తీసుకున్నానని, క్షమాపణ కూడా చెప్పానని అన్నారు. “నరేంద్ర మోదీ ప్రపంచంలోనే అత్యంత ఆదరణ ఉన్న నాయకుడు. అందుకు భాజపానే కాదు దేశం మొత్తం గర్విస్తోంది” అని కేంద్ర మంత్రి నడ్డా పేర్కొన్నారు. ఖర్గే మాత్రం ఆయన స్థాయిని -మిగతా 2లో



## చంద్రబాబు ప్రభుత్వానికి ప్రకృతి కూడా సహకరిస్తోంది: మంత్రి నిమ్మల

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 29)

నాగార్జున సాగర్ జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టం 312 టీఎంసీలకు గాను.. 302 టీఎంసీలకు చేరుకుందని ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. దీంతో 18 ఏళ్ల తర్వాత జులైలోనే సాగర్ గేట్లు ఎత్తారని తెలిపారు. చంద్రబాబు ప్రభుత్వానికి ప్రజలతో పాటు ప్రకృతి కూడా సహకారం అందిస్తోందని నిమ్మల అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చే ముందు వరకు సాగర్ ఆయకట్టుకు క్రాప్ హాలిడే ప్రకటించారని, రాష్ట్రంలో కూటమి -మిగతా 2లో



## పాతికేళ్ల తర్వాత తమ్మడపల్లె గ్రామానికి బస్సు సౌకర్యం

### ఎరిక్షన్ బాబు చొరవతో స్పందించిన ఆర్టీసీ సిబ్బంది

### హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు





**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జూలై 29)**

యర్రగొండపాలెం మండలం తమ్మడపల్లె గ్రామానికి పాతికేళ్ల తర్వాత బస్సు వచ్చింది. ఇక్కడి విద్యార్థులు పెద్దదోర్నాల, సానివరంలో పది, ఇంటర్ చదువుతున్నారు. ఆర్టీసీ బస్సు లేకపోవడంతో ఆటోలు, ప్రైవేటు వాహనాల్లో నిత్యం రాకపోకలు సాగిస్తున్నారు. విద్యార్థుల ఇక్కట్లను ఇటీవల తెదేపా ఇన్చార్జి ఎరిక్షన్ బాబు ఒంగోలు ఆర్టీసీ ఆర్ఎం దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ఆదేశాలతో మార్కాపురం డిపో బస్సును ఉదయం, సాయంత్రం నడుపుతున్నారు. గ్రామానికి చాలా ఏళ్ల అనంతరం బస్సు రావడం సంతోషంగా ఉందని తాము సమయానికి పాఠశాలకు వెళ్ళగలుగుతున్నామని విద్యార్థులు, గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.

## నేల బావిలో దూకి వ్యక్తి మృతి



**(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, జూలై 29)**

జరుగుమల్లి మండలం పీరాపురం గ్రామానికి చెందిన మారంరెడ్డి రామకృష్ణ భార్యాభర్తలు మధ్య మనస్పర్థలు వలన విడివిడిగా ఉంటున్నారు. మారంరెడ్డి రామకృష్ణా మంగళవారం మధ్యాహ్నం కోయవారిపాలెం జాల్లపాలెం గ్రామాల మధ్య రోడ్డు పక్కన పొలాల్లో ఉన్న నేల బావిలో



దూకాడు. బావి సుమారు 15 అడుగులు వరకు లోతు ఉంటుందని స్థానికులు తెలిపారు. గట్టు పైన థమ్స్అప్ బాటిల్, వాటర్ బాటిల్ ఉంది. మృతదేహాన్ని సాయంత్రం 7.00 గంటలకు బావి నుండి బయటకు తీశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## చినకలగండ్ల, తాటాకులపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది






**(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జూలై 29)**

చినకలగండ్ల, తాటాకులపాలెం గ్రామాలలో వ్యవసాయ అధికారి ఎం మాల్యాద్రి పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పంట సాగు చేసే రైతు సోదరులు అందరూ తప్పకుండా ఇబిపంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. అదే విధంగా ప్రధానమంత్రి ఫసల్ పంటల భీమా పథకం కింద రైతులు ప్రీమియం చెల్లించి అప్లై చేసుకోవాలని, ఈ నెల 31, చివరి తేదీగా రైతులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈవో పి కుమార్, వీహెచ్ఏ, పీ పాండు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## ఉగ్రవాదుల ఏరివేతలో 'సిందూర్, మహాదేవ్'లది కీలక పాత్ర - ప్రధాని మోదీ

వల్లే మనకు ఇంకా స్థానం దక్కలేదని దుయ్యబట్టారు. యూఎన్ఎస్‌సీలో శాశ్వత సభ్యత్వం కోసం మోదీ నేతృత్వంలోని తమ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోందన్నారు. దేశంపై ఉగ్రవాదులు కుట్రలకు పాల్పడుతుంటే చూస్తూ కూర్చోవడానికి ప్రస్తుతం ఉన్నది మన్మోహన్ సింగ్ ప్రభుత్వం కాదని.. మోదీ ప్రభుత్వమంటూ అమిత్ షా ఉద్ఘాటించారు.

## ఒప్పందంపై సంతకం చేశాక పూర్తి బాధ్యత మాదే

విధానాలతో ఇటీవల ప్రకటించిన ఎలక్ట్రానిక్స్ పాలసీ-4.0తో ఏపీ ఎలక్ట్రానిక్స్ హబ్‌గా మారబోతోంది. రాష్ట్రానికి వచ్చే పరిశ్రమలకు అవసరమైన మానవ వనరులు మా వద్ద సిద్ధంగా ఉన్నాయి. హైటెక్ ఉత్పత్తి యూనిట్లకు అవసరమైన ఆర్ అండ్ డీ, ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. సింగపూర్ నుంచి ఏపీలో పరిశ్రమల స్థాపనకు వచ్చే పెట్టుబడిదారులకు అవసరమైన పూర్తిస్థాయి మద్దతు అందిస్తాం. ఇన్నోవేషన్, ఇన్వెస్ట్‌మెంట్, ఇంపాక్ట్ సహకారాన్ని సింగపూర్ నుంచి కోరుకుంటున్నాం" అని తెలిపారు.

## త్వరలోనే యాప్... తప్పు చేసిన వారికి సినిమా చూపించడం ఖాయం: జగన్ వార్నింగ్

పార్టీ తరపున యాప్ విడుదలచేస్తాం. ప్రభుత్వ వేధింపులు జరిగినా, అన్యాయం జరిగినా వెంటనే ఆ యాప్‌లో వివరాలు నమోదు చేయవచ్చు. ఎవరి కారణంగా అయినా అన్యాయంగా ఇబ్బంది పడ్డా, వారిపై ఆ యాప్ లో ఫిర్యాదు చేయొచ్చు... ఆధారాలు కూడా ఆ యాప్‌లో అందించవచ్చు... ఆ ఫిర్యాదు వెంటనే మన డిజిటల్ సర్వర్‌లోకి వచ్చేస్తుంది" అని తెలిపారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతలు 'రెడ్‌బుక్ రాజ్యాంగం' నడుస్తోందని ఆరోపిస్తున్న నేపథ్యంలో జగన్ ఈ డిజిటల్ ఉద్యమానికి తెర లేపడం గమనార్హం. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నారా లోకేశ్ 'రెడ్‌బుక్' తీసుకొచ్చారని, తప్పుచేసినవారిని వదిలేది లేదని హెచ్చరించారని జగన్ గుర్తుచేశారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ఫిర్యాదులపై కచ్చితంగా పరిశీలన చేస్తామని జగన్ స్పష్టం చేశారు. అన్యాయానికి గురైన వారంతా ఈ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చని, ఆధారాలుగా ఉన్న వీడియోలు, పత్రాలను అప్‌లోడ్ చేయవచ్చని సూచించారు. "ఈ ఫిర్యాదులపై పరిశీలన జరిపి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం. తప్పు చేసిన వారందరికీ సినిమా చూపించడం ఖాయం" అని జగన్ మరోసారి హెచ్చరించారు.

## వాడీవేడీ చర్చ.. ఖర్గేకు జేపీ నడ్డా క్షమాపణలు

పట్టించుకోకుండా అభ్యంతరకరంగా మాట్లాడారని విమర్శించారు. కాంగ్రెస్ అధ్యక్షుడికి సుదీర్ఘ అనుభవం ఉన్నప్పటికీ తన పరిధిని దాటి ప్రధానిపై వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. అవి ఆయన స్థాయికి తగినట్లు లేవని, వాటిని రికార్డుల నుంచి తొలగించాల్సిన అవసరం ఉందని జేపీ నడ్డా పేర్కొన్నారు.

## చంద్రబాబు ప్రభుత్వానికి ప్రకృతి కూడా సహకరిస్తోంది: మంత్రి నిమ్మల

ప్రభుత్వం వచ్చాక పుష్కలంగా నీరందించి పంటలు పండించామని మంత్రి తెలిపారు. వరద నీటిని వృథాగా సముద్రంలోకి వదలకుండా పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుంటామన్న మంత్రి.. ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.

# రైతు వారీ నీటి కుంటలతో మెరుగైన ఆదాయ వనరులను పెంపొందించుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా









**(షణ్ముఖ వెలుగు, కంభం, జూలై 29)**

రైతు వారీ నీటి కుంటలతో రైతులు మెరుగైన ఆదాయ వనరులను పెంపొందించుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. మంగళవారం కంభం మండలం, కందులాపురం గ్రామ పరిధిలో మరియు కంభం పంచాయతీ పరిధిలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన రైతు వారీ నీటి కుంటలను పరిశీలించారు. తొలుత జిల్లా కలెక్టర్ కందులాపురం గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద రైతులు అన్న మురళి, అన్న ప్రసాద్ లకు చెందిన పొలంలో నిర్మించిన రైతు వారీ నీటి కుంటలను జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా, జిల్లా నీటి యాజమాన్య సంస్థ అధికారులతో కలిసి పరిశీలించారు. రైతుతో మాట్లాడి సాగు చేస్తున్న పంటల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, అధికారులతో కలిసి మొక్కను నాటారు. పనిచేసిన కాలానికి వారానికి ఎంత నగదు పడుతుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి వివరాలు అడిగితెలుసుకున్నారు. కొంతమంది కూలీలు నగదు పడటం లేదని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, మండలంలో ఎంతమంది ఉపాధి హామీ కూలీలు ఉన్నారు, వారిలో ఎంతమంది ఎంత పనిచేశారు, పనిచేసిన కాలానికి ఎంత వరకు నగదు జమ అయింది అని జిల్లా కలెక్టర్ డ్వామా అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కంభం పంచాయతీ పరిధిలో వెంకటేశ్వర రెడ్డి పొలంలో చేపట్టిన రైతు వారీ నీటి కుంటను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వర్షపు నీరు వృథాగా పోకుండా భూమిలోకి ఇంకించేందుకు నీటి కుంటలు ఉపయోగ పడతాయన్నారు. ప్రధానంగా నీటి కుంటలతో రైతులు మెరుగైన ఆదాయ వనరులను పెంపొందించు కోవచ్చన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 1075 రైతు వారీ నీటి కుంటల నిర్మాణాలు పూర్తి చేయడం జరుగుతుందని, మరో 800 నీటి కుంటలు పురోగతి లో ఉన్నాయని తెలిపారు. కంభం మండలంలో 140 నీటి కుంటలకు గాను 50 నీటి కుంటలు పూర్తి కాగా మరో 78 నీటి కుంటల నిర్మాణాలు పురోగతిలో ఉన్నాయన్నారు. పశ్చిమ ప్రకాశం లో రైతు వారీ నీటి కుంటల నిర్మాణం ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని, రైతులకు బహుళ ఆదాయాన్ని అందించే నీటి కుంటలను జిల్లాలో ప్రతి రైతు విధిగా ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, డ్వామా పీడీ జోసెఫ్ కుమార్ తహసీల్దార్ కిరణ్, ఎపిడి భాస్కర్ రావు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలి

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్




**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జూలై 29)**

విద్యుత్ సరఫరాలో ప్రజలకు ఎటువంటి అంతరాయం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ విద్యుత్ శాఖ అధికారులకు పలు సూచన చేశారు. బాపట్ల జిల్లాలో ఆర్ డి ఎస్ ఎస్ పథకం కింద నూతనంగా ఏర్పాటు చేసిన ఫీడర్లు, బ్రేకర్లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మంగళవారం క్షేత్రస్థాయిలో నిర్వహణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత సూర్యలంక రోడ్ లోని 33/11 కె.వి బాపట్ల టౌన్ -1 విద్యుత్ ఉప కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. స్మార్ట్ మీటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, మైక్రో కంట్రోలర్ల పనుల పురోగతిపై ఆయన విద్యుత్ శాఖ అధికారులను ఆరా తీశారు. ఉపకేంద్రం నిర్వహణపై పలు సూచనలు చేశారు, పాతబడిన ఇనుప స్తంభాలకు రంగులు వేయాలని సూచించారు. ఈ ఉప కేంద్రం నుండి బాపట్లలోని పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా సమయంలో విద్యుత్ ఉపయోగం ఎక్కువ అవ్వటం వలన పటేల్ నగర్ ఫీడర్ లో 180 కేవీ లోడ్ పెరిగి విద్యుత్ అంతరాయం ఏర్పడుతున్నందున ఆ లోడ్ ను నియంత్రించుటకు పటేల్ నగర్, శృంగారపురం లలో విసిబి బ్రేకర్లను ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. ఈ పనులను పూర్తి చేయుటకు 20 లక్షల 10 వేల రూపాయలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. దీనిలో భాగంగా 1.5 కిలోమీటర్ల విద్యుత్ లైన్ లను ఏర్పాటు చేయడమైనదని అన్నారు. ఈ విధంగా చేయడం వలన ఒకే విద్యుత్ లైన్ పైన పడే భారాన్ని నియంత్రించడం జరిగిందని, దీనివలన విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా ఉంటుందని ఆయన తెలిపారు. తదుపరి వేటపాలెం మండలంలోని చల్లారెడ్డిపాలెం మీదుగా జెసాయి పేట నుండి రామన్నపేట వరకు 33 కెవి ఫీడర్ పనులను క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. పనుల పురోగతిపై విద్యుత్ శాఖ అధికారులను ఆయన ఆరా తీశారు. కొత్తగా ఏర్పాటు చేసిన 6.5 కిలోమీటర్ల ఫీడర్ పనులకు గాను 75 లక్షలు ఖర్చు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయనంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, ఏపీ సీపీడీసీఎల్ సిఎండి పి.పుల్లారెడ్డి, జిల్లా ఏపీఎస్పీడీసీఎల్ ఎస్సీ ఆంజనేయులు, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, చీరాల రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్, విద్యుత్ శాఖ ఈఈలు, డీఈలు, ఎఈలు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ కమీషన్ ఛైర్మన్ కెఎస్ జవహర్‌కు శుభాకాంక్షలు

### తెదేపా అధికార ప్రతినిధి గోచిపాతల మోషే



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూలై 29)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమీషన్ ఛైర్మన్ కె ఎస్ జవహర్‌ను విజయవాడ కార్పొరేషన్ పరిధిలోని ఎస్సీ కమీషన్ కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించిన అనంతరం శుభాకాంక్షలు తెలియజేసినట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని దళితులపై దాడులు, దౌర్జన్యాలు, బలవంతంగా భూములు లాక్కోవడం వంటివి జరగకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని ఛైర్మన్‌ను మోషే కోరగా సానుకూలంగా స్పందించిన ఛైర్మన్ జవహర్ దళితులపై దాడులు, దౌర్జన్యాలు, బలవంతంగా భూములు లాక్కోవడం వంటివి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడ జరిగిన కమీషనర్‌కు సమాచారం ఇస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని హామీ ఇచ్చినట్లు మోషే మీడియాకు తెలియజేశారు. ఛైర్మన్ ను కలిసిన వారిలో ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్ కుమార్, ఉలవపాడు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆలూరి ఆనందరావు, తగరం సురేష్, తదితరులు ఉన్నారు.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



## శభాష్ కమీషనర్ అభినందనలు తెలిపిన నిర్మలాకాన్వెంట్, విరాట్ నగర్ వాసులు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 29)
గత 90 రోజులుగా పొదిలి నగర పంచాయతీ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న కె ఎల్ నారాయణరెడ్డి అన్ని వివాదస్పద పనులే చేశారు. ఆక్రమణల తొలగింపు (తరువాయి 4లో...)

# 2029 నాటికి రాష్ట్రంలో పేదరికం లేని సమాజమే లక్ష్యం

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జులై 29)
2029 నాటికి రాష్ట్రంలో పేదరికం లేని సమాజమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పి 4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. పి-4(పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్ షిప్) కార్యక్రమం పై అధికారులకు, గ్రామసచివాలయ సిబ్బందికి మార్గదర్శకులకు, అవగాహన కల్పించేందుకు గిద్దలూరులోని శ్రీ సీతా రామ కల్యాణ మండలంలో ఏర్పాటు చేసిన గిద్దలూరు నియోజక వర్గం అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ పేదరికం లేని సమాజమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పి 4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ పీ 4 కార్యక్రమం లక్ష్యం సమాజంలో ఎవరైతే బాగా ఆర్థికంగా బలంగా ఎదిగారో, వారు అట్టడుగున ఉన్న బడుగు వర్గాలకు సహాయం అందిస్తే అసమానతలు తొలగుతాయి, సమాజంలో సమానత్వం నెలకుంటుంది. ప్రతి ఒక్కరూ వెల్దీ, హెల్దీ, హ్యాపీ ల పౌరులుగా జీవించగలుగుతారు. ఈ ఉద్దేశంతో ప్రభుత్వం ఒక సర్వే నిర్వహించి ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాల్సిన కుటుంబాలను బంగారు కుటుంబాలుగా, సామర్థ్యం ఉన్నవారిని మార్గదర్శకులుగా గుర్తించి నమోదు చేయడం జరుగుచున్నదన్నారు. ఈ పథకం కింద జిల్లాలో 74,911 బంగారు కుటుంబాలను గుర్తించగా, ఇప్పటి వరకు 34 వేల బంగారు కుటుంబాలను దత్తతు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ పథకం పూర్తిగా వాలంటరీ, అంటే స్వచ్ఛందమే, ఎవరూ ఎవరినీ బలవంతంగా ఇందులో చేర్చడం లేదని తెలిపారు. అలాగే పీ4 పథకంలో పాల్గొంటున్న అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సిబ్బంది కూడా దీన్ని స్వచ్ఛంద కార్యక్రమంగానే చూడాలని ఎటువంటి బలవంతం లేకుండా పని చేయాలని తెలిపారు. క్షేత్ర స్థాయిలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రాపర్ గా నీడ్ అసెస్మెంట్ సర్వే పక్కాగా చేపట్టడంతో పాటు ఈ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాలను చేపట్టి మార్గదర్శకులను గుర్తించి బంగారు కుటుంబాలతో అనుసంధానం చేపట్టాలన్నారు. రానున్న రోజుల్లో ఈ కార్యక్రమం దేశంలోని ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకం అయ్యేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి మాట్లాడుతూ గడిచిన సంవత్సర కాలంగా ప్రధాన మంత్రి సహకారంతో సుపరిపాలన అందించడమే లక్ష్యం గా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారన్నారు. కేవలం సంక్షేమం, అభివృద్ధి చేసినంత మాత్రానా సమాజం ముందుకు పోదని, పేదరిక నిర్మూలనతో పాటు ఆర్థిక అసమానతలు లేని సమాజమే ఏర్పడినప్పుడే రాష్ట్రం అన్నీ రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పి 4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. సమాజంలో ఆర్థికం వృద్ధి చెందిన వ్యక్తులు, సామాజిక పరంగా అట్టడుగు స్థానంలో ఉన్న కుటుంబాలను గుర్తించి సహాయ సహకారాలు అందించి ఆ కుటుంబాలను వృద్ధిలోకి తేవడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. ఈ నియోజక వర్గం వెనుకబడిన ప్రాంతమైనప్పటికినీ, ఇటువంటి కార్యక్రమాల్లో ముందుంటున్నారు. నియోజక వర్గంలో 10,879 బంగారు కుటుంబాలను గుర్తించగా, ఇప్పటివరకు 5,868 కుటుంబాలను దత్తతు తీసుకోవడం జరిగిందని, ఇంకా 5,011 కుటుంబాలను దత్తతు తీసుకోవాల్సి ఉందన్నారు. నియోజక వర్గంలో గుర్తించిన బంగారు కుటుంబాలను (తరువాయి 4లో...)

## విద్యుత్ ఫీడర్స్ విభజన పనులు పూర్తి చేయాలి

### ఏపీ చీఫ్ సెక్రటరీ కె విజయానంద్




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జులై 29)
విద్యుత్ ఫీడర్స్ విభజన, విద్యుత్ రంగం పునరుద్ధీకరణ పథకం ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని ఏపీ చీఫ్ సెక్రటరీ కె విజయానంద్ తెలిపారు. విద్యుత్ ఫీడర్స్ విభజన, విద్యుత్ రంగం పునరుద్ధీకరణ పథకం అమలు తీరుపై విద్యుత్ శాఖ అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమీక్ష నిర్వహించారు. విద్యుత్ సరఫరాలో ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఏపీ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ తెలిపారు. బాపట్ల జిల్లాలో మొత్తం 62 పనులు మంజూరు కాగా, 59 పనులకు సర్వే పూర్తయిందన్నారు. ఇప్పటికే 16 పనులు పూర్తికాగా, 20 పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. నేటికీ 15 పనులు ప్రారంభించక పోవడం ఏమిటని గుత్తేదారులను నిలదీశారు. మిగిలినవి వివిధ దశల్లో ఉండడంపై ఆరా తీశారు. ఫీడర్ విస్తరణ, ఆధునికీకరణ, అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అభివృద్ధి పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. 33 కెవి సబ్ స్టేషన్ లో ఓవర్లోడ్ అవుతున్న 12 ఫీడర్ విస్తరణ పనులలో 9 పూర్తి కాగా, మూడు మొదలు గాకపోవడం ఏమిటని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనులు చేయడంలో గుత్తేదారులు జాప్యం చేయడం ఏమిటని నిలదీశారు. కాలం చెల్లిపోయిన విద్యుత్ స్తంభాలు తొలగించి వాటి ప్రాంతంలో కొత్తవి ఏర్పాటు చేయాలన్నారు. తీర ప్రాంతాలలో విద్యుత్ స్తంభాలు దెబ్బతింటున్నాయని అధికారులు సిఎస్ దృష్టికి తెచ్చారు. వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలన్నారు. పనులు వేగంగా చేయాలని, నాణ్యతతో ఉండాలని మార్గ నిర్దేశం చేశారు. స్మార్ట్ మీటర్లు ఏర్పాటు వేగంగా పూర్తి చేయాలని సి ఎస్ కె.విజయానంద్ ఆదేశించారు. జిల్లాలో 71,025 స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయాలని (తరువాయి 4లో...)

# విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యం

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, కంభం, జులై 29)
విద్యారంగంలో అనేక సంస్కరణలు చేపట్టి గురుకుల పాఠశాలల్లో, సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడంతో పాటు వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలను ఖర్చుచేస్తుందని, పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. మంగళవారం కంభం మండలం, కందులాపురంలో గల డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థులతో ప్రత్యేకంగా ముట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. వసతి గృహంలో నీటి సమస్య ఉందని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్ ఓ వాటర్ నిర్వహణ రూమ్ ను, డార్మెటరీ, టాయిలెట్స్ ను జిల్లా కలెక్టర్ పరిశీలన చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం

4





# ప్రైవేటుకు ధీటుగా మరింత నాణ్యమైన విద్యను అందిస్తాం

### పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ
### పీ4 పథకం అంటే బడుగులకు గొడుగు వంటిదే
### ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జులై 29)
ప్రైవేటు స్కూల్స్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను అన్ని విభాగాల్లోనూ అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని కొరిశపాడు మండలం, తిమ్మనపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నాడు సుమారు 131 మంది విద్యార్థులకు మంత్రి గొట్టిపాటి ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలతో పాటు విద్యార్థులతోనూ మంత్రి మాట్లాడారు. పుస్తకాలు, యూనిఫాంతో పాటు మధ్యాహ్న భోజనం నాణ్యతపై పలువురిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు సంబంధించి ఇంకా ఏమైనా అవసరాలు ఉన్నాయా అంటూ విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాలకు ప్రహరీ గోడతో పాటు పాత భవనం స్థానంలో కొత్తది కావాలంటూ కొందరు మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. వీటిపై మంత్రి గొట్టిపాటి సానుకూలంగా స్పందించారు. ప్రహరీ గోడతో పాటు పాఠశాలకు నూతన భవనాన్నిఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా విద్యార్థులకు ఇబ్బంది లేకుండా పాఠశాల వరకు తారు రోడ్డు వేయిస్తామని చెప్పారు. అనంతరం గ్రామ స్థాయిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను మంత్రి సమీక్షించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా చూస్తున్నామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. పోటీతత్వంతో కూడిన నాణ్యమైన విద్యను అందించేలా, మంచి వాతావరణం ఉండేలా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పిస్తున్నామని వెల్లడించారు.

దూర ప్రాంత విద్యార్థులు డ్రాప్ అవుట్స్ కాకుండా సైకిళ్లను అందిస్తున్నామని తెలిపారు. పేరెంట్స్, టీచర్స్ కమిటీ కూడా పాఠశాల పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తుండాలన్నారు. అదే విధంగా గ్రామ పెద్దలు కూడా అప్పుడప్పుడూ పాఠశాలలకు వచ్చి మధ్యాహ్న భోజనం చేయాలని సూచించారు. పీ4 పథకం ద్వారా సమాజంలో సమూల మార్పుల వస్తాయని మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా అభిప్రాయం వ్యక్తం చేశారు. అట్టడుగు వర్గాల వారికి, ఆర్థిక బలహీనులకు సహాయం చేసేందుకు ఉన్నత వర్గాల వారు, స్వచ్ఛంధ సంస్థలు ముందుకు రావాలని మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు. విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను అందించిన కేసీ పుల్లయ్య ఫౌండేషన్ నిర్వాహకులను, అసిస్ట్ స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధులను మంత్రి (తరువాయి 4లో...)

## మంచి నీటి పైప్ లైన్ కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యేకి ధన్యవాదాలు







(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 29)

కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో పట్టణంలోని 6వ వార్డులోని లుంబినివనం ప్రాంతంలో సుపరిపాలనలో తొలి ఏడాది కార్యక్రమంలో భాగంగా పార్టీ నేతలు కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ తొలి సంవత్సరంలో కూటమి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ నివసిస్తున్న స్థానికులు మంచి నీటి పైపు లైన్ కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు షేక్ మున్నా, నియోజకవర్గ ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్, పట్టణ టిడిపి ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ అహ్మద్ బాషా, వార్డు ప్రధాన కార్యదర్శి జంగాల మాలాద్రి, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## కారు ప్రమాదంలో మోక్షగుండం హెచ్ఈఓ మృతి



(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, జులై 29)

అమరావతి అనంతపురం నేషనల్ హైవే పై ప్రమాదం చోటుచేసుకుంది మోక్షగుండం పిహెచ్సి లో హెచ్ఈఓ గా పనిచేస్తున్న సగునాల నాగేశ్వరరావు(56) కారు ప్రమాదంలో మృతి చెందారు. ఆయన మృతి పై బేస్తవారిపేట ఎస్ఐ రవీంద్రరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఎమ్మెల్యే కందుల చొరవతో పవర్ ఆఫీస్ వీధిలో విద్యుత్ సమస్య పరిష్కారం





(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 29)

పొదిలి పట్టణంలోని విశ్వనాధపురంలోని పవర్ ఆఫీస్ వీధిలో గత కొంతకాలంగా విద్యుత్ లో ఓల్టేజీ సమస్య అధికంగా ఉంది. ఈ విషయాన్ని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేయడం జరిగింది. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు సమస్య తెలుసుకున్న వెంటనే ఏడిఈ హరిబాబు సూచనలతో ఏఈ మోహన్‌రెడ్డి ప్రోద్బలంతో లైన్మెన్ కాశిరెడ్డి ప్రత్యేకంగా కనిగిరి నుంచి నూతన ట్రాన్స్ఫార్మర్‌ను తెప్పించి మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేశారు. దీంతో పవర్ ఆఫీస్ వీధిలో విద్యుత్ సమస్య పరిష్కరించినట్లు అయ్యింది. ఈ సందర్భంగా పవర్ ఆఫీస్ వీధి ప్రజలు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, విద్యుత్‌శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# 2029 నాటికి రాష్ట్రంలో పేదరికం లేని సమాజమే లక్ష్యం





దత్తతు తీసుకోవడంలో , మార్గదర్శకులను గుర్తించడంలో తన వంతు సహకారం అందించడం జరుగుతుందన్నారు. తొలుత జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి పి 4 కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యాన్ని, లక్ష్యాన్ని వివరించగా, పలువురు మార్గదర్శకులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ వెంకట సుబ్బయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ బాలయ్య, డ్వామా పిడి జోసెఫ్ కుమార్, ఎస్డిసి సీతారామిరెడ్డి, ఐ సి డి ఎస్ పిడి శ్రీమతి సువర్ణ ల, నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన మండల అధికారులు, సచివాలయం సిబ్బంది, ఎంపిక చేసిన మార్గదర్శకులు తదితరులు పాల్గొన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, గిద్దలూరు లోని స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాల సదనం ను సందర్శించి మౌలిక సదుపాయాలు, వసతులను పరిశీలించి, వివరాలను అడిగితెలుసుకున్నారు. ఈ భవనం చాలా పాతబడి పోయిందని, మరమత్తులు లేదా కొత్త భవనం నిర్మించాల్సిన అవసరం ఉందని బాల సదనం అధికారులు, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కలెక్టర్ వెంట మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, ఐసిడిఎస్ పిడి సువర్ణ, బాలసదనం అధికారి ఝాన్సీ, తహసిల్దార్ ఆంజనేయరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యం



ప్రతిరోజు బాలికలకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నారా లేదా, శుభ్రం చేసే ప్రదేశాలు, బాత్రూములు, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉన్నాయా, లేదా, వాటి నిర్వహణ, ఉదయం సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహిస్తున్న వేళలు, వసతి గృహ నిర్వాహకుల పనితీరు తదితర అంశాలలో వసతి గృహంలోని బాలికలను, సిబ్బందిని ప్రశ్నించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మెనూను కచితంగా అమలు చేయాలని, అలాగే నాణ్యతతో భోజనం విద్యార్ధులకు అందించడంతో పాటు పరిసరాలు పరిశుభ్రత పై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్, ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, డ్వామా పిడి జోసెఫ్ కుమార్, తహసిల్దార్ కిరణ్, విద్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శభాష్ కమీషనర్ అభినందనలు తెలిపిన నిర్మలాకాన్వెంట్, విరాట్ నగర్ వాసులు



ఇతరత్రా కార్యక్రమాల్లో ఎక్కడా కూడా నిబంధనలు పాటించలేదు. ప్రశ్నించిన వారిపైనే కక్ష సాధింపు చర్యలకు పూనుకున్నారు. అయితే మొదటి సారిగా ప్రజలు ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు. పట్టణంలోని నిర్మలా కాన్వెంట్‌రోడ్డు, విరాట్‌నగర్‌కు వెళ్ళే రహదారి గత కొన్ని సంవత్సరాలుగా రోడ్డు సక్రమంగా లేక ఆ ప్రాంత ప్రజలు నానా కష్టాలు పడుతుండేవారు. అయితే అనుకోకుండా సోమవారం ఆ రహదారిని పరిశీలించిన కమిషనర్‌కు ఆ ప్రాంత వాసులు రోడ్డు బాగు చేసి నరక ప్రయాణాన్ని తొలగించాలని వేడుకున్నారు.



స్పందించిన కమిషనర్ మంగళవారం ఉదయం నుంచి జెసిబిలను ఏర్పాటు చేసి స్వయంగా పరిశీలించారు. మొత్తానికి సోమవారం సాయత్రం సమయానికి రోడ్డుకు ఏర్పడిన గుంతలలో మట్టిపోసి చదును చేయించి ప్రయాణానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. దీంతో పాటు పట్టణంలోని పడమటిపాలెంలో రహేమా అనే చిన్నారి పై కుక్క దాడి చేసి గాయపరచింది. విషయం తెలుసుకున్న కమిషనర్ కె ఎల్ నారాయణరెడ్డి గాయపడిన చిన్నారిని పరామర్శించి ఆ చిన్నారి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.3000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ రెండు వ్యవహారాల్లో ప్రజలు కమిషనర్‌కు అభినందనలు తెలియజేస్తున్నారు.

## ప్రైవేటుకు ధీటుగా మరింత నాణ్యమైన విద్యను అందిస్తాం






ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో కూటమి నేతలు పాల్గొన్నారు.

**ముంపు గ్రామాల సమస్యలను పరిష్కరిస్తాం**

**మంత్రి గొట్టిపాటి రవికుమార్ :** గుండ్లకమ్మ ప్రాజెక్టు ముంపు గ్రామాలపై స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విజయరాణి తో కలిసి కొరిశపాడు మండలంలోని తిమ్మనపాలెం గ్రామంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సమీక్ష నిర్వహించారు. పునరావాస కాలనీలలో పెండింగ్ లో ఉన్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మణికేశ్వరం ఎస్సీ కాలనీల నివేశ స్థలాల కేటాయింపు ప్రక్రియ గురించి ఆరా తీశారు. భూములు ఇచ్చిన రైతులకు మార్కెట్ ధర ప్రకారం నష్ట పరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇటీవల రూ. 13 కోట్ల నిధులు మంజూరు చేసిన విషయాన్ని కేటాయింపులు చేశామని పనులు ప్రారంభించాలని యస్.డి.సి ను ఆదేశించారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు ముంపు గ్రామాల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు.

## విద్యుత్ ఫీడర్స్ విభజన పనులు పూర్తి చేయాలి



లక్ష్యం కాగా ఇప్పుడు వరకు 50,108 మీటర్లు బిగించామన్నారు. మిగిలినవి త్వరలోనే ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సబ్ స్టేషన్ ల పరిధిలో విద్యుత్ తీగల ఏర్పాటు, నిర్వహణ పర్యవేక్షణపై దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ సేవలపై ప్రజల స్పందన, ప్రజాభిప్రాయ సేకరణలో ఐదు ఫీడర్ల పరిధిలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని గుర్తించామన్నారు. ప్రజలు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోరా... అంటూ.. అసహనం వ్యక్తం చేశారు. విద్యుత్ అంతరాయంలో సమయానికి మించి విద్యుత్ విడుదల చేయలేకపోతే ఉపేక్షించేది లేదన్నారు. కండెక్టర్లు, విద్యుత్ పరివర్తకాలు, ఫీడర్ చానల్స్ మార్చుకోవాలన్నారు. ఇంకొల్లు, నిజాంపట్నం, బాపట్లలో లో ఓల్టేజ్ సమస్య ఎందుకు వస్తుందని అధికారులను ప్రశ్నించారు. వీటిపై ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. సిబ్బంది అందుబాటులో ఉండడం లేదనే ఫిర్యాదులు మరోసారి పునరావృతం అయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి స్పష్టం చేశారు. లో ఓల్టేజి, హై ఓల్టేజి, ట్రిప్పింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ప్రజలకు నష్టం లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఆర్ డి ఎస్ ఎస్ హెచ్ డి పైడ్ సర్వీసెస్ పది పనులు త్వరగా చేపట్టాలన్నారు. సబ్ స్టేషన్ లో విద్యుత్ తీగలు పర్యవేక్షణపై అధికారుల దృష్టి ఉండాలన్నారు. అద్దంకి నియోజకవర్గంలో విద్యుత్ సరఫరాకు తరుచూ అంతరాయం ఏర్పడుతుందన్నారు. 33 కెవి సబ్ స్టేషన్ ట్రిప్పింగ్ పునరుద్ధరణలో 53:27 నిమిషాలు ఎందుకు సమయం పడుతుందని ఆయన ఆరా తీశారు. నెల రోజుల్లో సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి నెల విద్యుత్ బిల్లుల డిమాండ్ రూ.99 కోట్లు ఉందన్నారు. ఇప్పటివరకు రూ.82కోట్లు బిల్లులు చెల్లింపులు జరగాయన్నారు. మూడు రోజుల గడువులో నూరు శాతం పూర్తయ్యేలా చూడాలన్నారు. అన్ని రకాల పరిశ్రమల నుంచి రూ.100 కోట్లు విద్యుత్ బకాయిలు రావాల్సి ఉండగా, గృహాల నుంచి రూ.102 కోట్లు బకాయిలు ఉన్నాయన్నారు. బకాయిలు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. సౌర విద్యుత్ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఏపీ చీఫ్ సెక్రటరీ చెప్పారు. పర్యావరణానికి ఎలాంటి హాని లేని సౌర విద్యుత్ వినియోగంతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ విషయంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. పీఎం కుసుమ్ పథకం కింద బాపట్ల జిల్లాలో 8,844 మంది రైతులకు సౌర విద్యుత్ పంపుసెట్లు ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుందన్నారు. లక్ష్యాలు చేరుకునేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, ఏపీ సీపీడీసీఎల్ సిఎండి పి.పుల్లారెడ్డి, జిల్లా ఇంచార్జ్ సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్, విద్యుత్ శాఖ డైరెక్టర్లు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొండపి పంచాయతీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జులై 29)





కొండపి పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నాయకులకు మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి దిశా నిర్దేశం చేశారు. కొండపి పంచాయతీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. మంగళవారం టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో కొండపి గ్రామ టీడీపీ నాయకులతో మంత్రి స్వామి సమావేశమయ్యారు. ఆగస్టు 10న కొండపి పంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మంత్రి నాయకులతో చర్చించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ స్వామి మాట్లాడుతూ సుమారు 14 ఏళ్ల తర్వాత జరుగుతున్న ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. ఏడాదిలోనే నియోజకవర్గంలో ప్రత్యేకించి కొండపి గ్రామంలో కోట్లాది రూపాయల విలువైన అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామన్నారు. నేటి నుంచి ఎన్నికల ఫలితాలు వచ్చే వరకు టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు ఈ ఎన్నికల పై దృష్టి సారించాలన్నారు. కొండపి ఎన్నికల్లో కూటమి అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# రాష్ట్ర బాలల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు

## బత్తుల పద్మావతి ఆకస్మిక తనిఖీ
## ప్రధానోపాధ్యాయుల పనితీరు పై అసహనం







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 29)**

రాష్ట్ర బాలల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి జిల్లాలో డి ఆర్ ఆర్ ఎం జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఆకస్మిక తనిఖీ చేశారు. స్కూల్లో తాగునీటి వసతి లేకపోవడం గమనించి, ఆర్వో ప్లాంట్ పనిచేయకపోవడం, ప్రధానోపాధ్యాయుల పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. అనంతరం రాజుపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్‌ను సందర్శించి 100 కేజీలు బియ్యం తేడా ఉండడాని గమనించి మండల తహసిల్దార్ వారి ద్వారా బియ్యాన్ని స్టాక్ లోనికి తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. పిల్లలకి అందుబాటులో ఉండే విధంగా కంప్లైంట్ బాక్స్ విధిగా ఉండాలని ఆదేశించారు. నెలలో ఒకరోజు తప్పనిసరిగా మెడికల్ ఆఫీసర్ వారి ద్వారా పిల్లల ఆరోగ్యాన్ని పరిశీలించి తగు సూచనలు తీసుకోవాలని తెలిపారు. అలాగే హెల్త్ కార్డులు జారీ విషయంలో కూడా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. మహిళా కార్యదర్శి ద్వారా డ్రాప్ అవుట్‌కు సంబంధించిన పిల్లల వివరాలను తెలుసుకొని తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాలబాలికలకు సంరక్షణ కమిటీలను ఏర్పాటు చేసి, వాటి ద్వారా సైబర్ క్రైమ్ తదితర అంశాలపై బాలబాలికలకు అవగాహన కల్పించాలని, జిల్లా బాలల సంరక్షణ విభాగం ద్వారా రక్షణ, సంరక్షణ అంశాలు, బాలలకు సంబంధించిన చట్టాలపై జిల్లా న్యాయ, పర్యవేక్షణ అధికారి రత్న ప్రసాద్ సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. పిల్లలకు 10 సంవత్సరాలు నిండిన తర్వాత తీసుకోవాల్సిన టీకాలు వేయడం అవసరం అని డిఎంహెచ్ఓ వారి ద్వారా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాలబాలికలు ఇరువురు 5 సంవత్సరాలలోపు అంగన్వాడి సెంటర్లోనూ తర్వాత ప్రాథమిక పాఠశాలలోనే ఆ తర్వాత హైస్కూల్లోనూ అంనంతరం జూనియర్ కాలేజీలోను ఉండేలాగా విధిగా ప్రభుత్వ పాఠశాలలో, తర్వాత ప్రభుత్వ హై స్కూల్ లోనే అలాగే ప్రభుత్వ కాలేజీల్లోనూ చదివే విధంగా ప్రతి విద్యాలయాన్ని అభివృద్ధి పథంలో నడిచే విధంగా తగిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులను ఆదేశించారు. ప్రతి క్లాస్ లోనూ పిల్లలకు అనుకూలంగా ఉండే టీచర్ ను ఎంపిక చేసి వారి ద్వారా పిల్లలను అభివృద్ధిలో ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాల్సిందని అధికారులను ఆదేశించారు. గవళ్ళ పాలెం స్కూల్లో ఇద్దరు పి ఈ టి టీచర్లలో ఒక టీచర్ ను రాజుపాలెం హై స్కూల్ లో ఉండే విధంగా చూడాలని విద్యాశాఖ అధికారులను బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి ఆదేశించారు. స్కూల్ పరిసరాలను పరిశీలించి స్కూల్ కి 100 మీటర్లు పరిధిలో షాపులు ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని కమిషన్ సభ్యురాల తెలియజేశారు. విద్యా కమిటీ ప్రెసిడెంట్, స్కూల్ కి వచ్చే పిల్లలకు ఆటో సర్వీస్ ప్రొవైడ్ చేసి తద్వారా పిల్లలకు ఇబ్బంది కలగకుండా ఉండే విధంగా చర్యలు తీసుకునట్లు తెలిపారు. కమిషన్ సభ్యురాలు శ్రీమతి బత్తుల పద్మావతి కమిటీ తీసుకున్న చర్యలపై సంతృప్తి వ్యక్తపరిచారు. ఇదేవిధంగా మిగిలిన స్కూల్లో కూడా కమిటీలు తగు చర్యలు తీసుకొని పిల్లలను అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. తదుపరి కొత్తపట్నం జిల్లా పరిషత్ హై స్కూల్ ను తనిఖీ చేశారు. బియ్యం, గుడ్లు, బెల్లం, రాగి పిండి లో ఉన్న వ్యత్యాసం గుర్తించి అధికారులను ప్రశ్నించారు. గుడ్లు బయట నుండి కొని తీసుకురావడం, బిల్లు లేకుండా తీసుకురావడాన్ని గమనించి శాఖా పరమైన చర్యలు తీసుకోవాల్సిందని అధికారులను ఆదేశించారు. రాగి జావ ఇవ్వకుండా ఉండడాన్ని తీవ్రంగా పరిగణించి షో కాజ్ నోటీస్ ఇవ్వాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు , సి ఎం వో ఆధ్వర్యంలో టీచర్లకు ఆవాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ తనిఖీల్లో బాలల సంరక్షణ కమిటీ సభ్యురాలు డి నీలిమ, న్యాయ, పర్యవేక్షణ అధికారి రత్న ప్రసాద్, కొత్తపట్నం ఎస్ఐ వేముల సుధాకర్, సోషల్ వర్కర్ సమాధానం పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన ఎంపీడీవో





**(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జులై 29)**

కొండపి సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఎలక్షన్ జరిగే పోలింగ్ కేంద్రాలను ప్రభుత్వ హైస్కూల్లో 7, ప్రభుత్వ




జూనియర్ కాలేజి లో 7 మొత్తం 14 కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, డీవై ఎంపీడీవో అంజలీదేవి, ఎంఈఓ రామారావులు పాల్గొన్నారు.

## ఎస్టి మహిళలను జైలుకు పంపించి సునకానందం పొందుతున్న టీడీపీ నాయకులకు తగదు

**139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్, కరేడు రైతు ఉద్యమ నాయకుడు మిరియం శ్రీనివాసులు**



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 29)**

ఎస్టి మహిళలపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపించి సునకానందం పొందుతున్న తెలుగుదేశం పార్టీ నాయకులు తగదని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మరియు కరేడు రైతు ఉద్యమ నాయకుడు మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్ యంత్రాంగం మొత్తం ఇండో సోలార్ పరిశ్రమల వారికి పూర్తిస్థాయిలో వత్తాసు పలుకుతూ రైతులపై రైతు కూలీలపై అక్రమంగా కేసులు బనాయిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. అలాంటి వాటికి భయపడే ప్రసక్తే లేదని, రానున్న రోజుల్లో ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేసే విధంగా కార్యచరణను త్వరలో ప్రకటిస్తామన్నారు. గ్రామంలోకి ఎవరు రావొద్దంటూ పోలీసు వారు ప్రకటించడం ఎంతవరకు న్యాయం అని ప్రశ్నించారు. పోలీసు వారు రాజ్యాంగం ప్రకారం వ్యవహరించాలి తప్ప అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించడం తగదన్నారు. రైతులు, ఎస్టీ మహిళలపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని, లేని ఎడల ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని శ్రీనివాసులు ప్రకటన తెలిపారు.

## ఒంగోలు జైలులో ఉన్న గిరిజన మహిళలను చూడడానికి వెళ్లిన వారిని అనుమతించకపోవడం సరైంది కాదు

**సిపిఎం జిల్లా కమిటీ విమర్శ**

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 29)**



కరేడులో బలవంతపు భూసేకరణకి వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న, ముగ్గురు గిరిజన మహిళలు, శనివారం నుండి ఒంగోలు జైల్లో రిమాండ్‌లో ఉన్నారు. వీరిని చూడడానికి వెళ్లిన, వారి బంధువులకు ప్రజా ఉద్యమ నాయకులకు అనుమతి నిరాకరించడం సరైనది కాదని, సిపిఎం నెల్లూరు జిల్లా కమిటీ విమర్శించింది. మంగళవారం నాడు, కందుకూరు సుందరయ్య భవన్ లో జరిగిన సమావేశంలో జైలర్ యొక్క చర్యను తప్పుపట్టారు. కరేడు గ్రామంలో బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా, ప్రజలు ఉద్యమిస్తుంటే, ప్రజల అభిప్రాయం మేరకు, 2013 చట్టం ఆధారంగా, వారికి మద్దతు తెలియజేయాల్సింది పోయి, రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ కనుసన్నలలో నడుస్తూ, ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం సరైనది కాదని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ప్రభుత్వం పై మండిపడ్డారు. అమాయకపు గిరిజనులు, మా భూములు మా ఇల్లు కోల్పోతే మేము ఎట్లా బ్రతకాలి అనే బాధతో ఉద్యమిస్తుంటే, గిరిజనులలో చీలికలు తీసుకువచ్చి, చిన్నపాటి గొడవను, పెద్దది చేసి 307 సెక్షన్ పెట్టి వారిని జైలుకు పంపడం సరైనది కాదన్నారు. ప్రభుత్వం కరేడు ప్రజలకు న్యాయం చేస్తాను అని చెప్పడం అంటే, గిరిజనులను కేసులు పెట్టి జైళ్లలో, పెట్టటమేనా న్యాయం అని రమేష్ ప్రశ్నించారు . జైల్ లో పెట్టిన మల్లవరపు లలిత కుమారి, మాణికల శిరీష,మానికల సుజాత లను వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజల అభిప్రాయాలను మన్నించి, జీవో నెంబర్ 43ను వెనక్కు తీసుకొని, డి నోటిఫికేషన్ విడుదల చేసి కరేడు ప్రజలను రక్షించాలని, కరేడు ప్రజలు సిపిఎం నాయకులు పై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం ఎన్నినిర్బంధాలు ప్రయోగించిన, అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టిన, కరేడు ఉద్యమం వెనక్కి పోదని, ముందుకే పోతుందని, ఈ పోరాటంలో కరేడు ప్రజలు విజయం సాధిస్తారని, ఆయన ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, కటారి అజయ్ కుమార్, మంగలి పుల్లయ్య, గుడ్లూరు,కందుకూరు, ఉలవపాడు సిపిఎం ప్రాంతీయ కమిటీ కార్యదర్శులు జి వెంకటేశ్వర్లు, ఎస్ఏ గౌస్, జీవీబీ కుమార్ పాల్గొన్నారు.

## పంటలకు తప్పనిసరిగా రైతులు క్రాప్ ఇన్సురెన్స్ చేయించుకోవాలి

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 29)**



మండలంలోని పాములపాడు, ఈగలపాడు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. అలాగే ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌లో వేసిన పంటలకు తప్పనిసరిగా అందరూ రైతులు క్రాప్ ఇన్సూరెన్స్ సంబంధించి రైతు వాటాగా కందికి పంటకి ఎకరాకి రూ.430, సజ్జ రూ.156, వరి పంటకు రూ.860, మిరప పంట రూ.4500 చెల్లించి కామన్ సర్వీస్ సెంటర్స్ నందు నమోదు చేయించు కోవాలని మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు తెలిపారు. ఎల్ఆర్జీ-52 అను కంది రకం పంట కాలం 160-170 రోజులు, అని తెలిపారు. ఎండు తెగులుని కొంతవరకు తట్టు కుంటుంది అని తెలిపారు. కంది పంట లో తీసుకోవలిసిన సమగ్ర పంట యాజమాన్య పద్ధతులను గురించి వివరించారు. అలాగే అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ పథకానికి సంబంధించి వెబ్ ల్యాండ్ నందు మీ ఖాతాకీ ఆధార్ అనుసంధానం జరగని రైతులు మాత్రం మీ దగ్గరలోని సచివాలయంలో గాని లేదా మీ సేవా కేంద్రం నందు సంప్రదించి తప్పనిసరిగా అనుసందించుకోవాలని ఆయన రైతులని కోరారు. అదే విధంగా అన్ని రైతు సేవా కేంద్రాల్లో అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ అర్హుల జాబితా అందు బాటలో ఉంచడం అయినది ఆ జాబితా లో మీ యొక్క పేరు ఉందో లేదో కూడా చూడవచ్చునని తెలిపారు. ఇంకా వివరాలు తెలుసు కొనుటకు గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి సలహాలు పొందగలరని ఆయన కోరారు. పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బ్రహ్మం మాట్లాడుడుతూ పశు భీమా గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉద్యానవన సహాయకురాలు మను కిరణ్, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## సముద్ర తీరప్రాంతాల్లో కొత్త వ్యక్తుల కదలికలు గమనిస్తుండాలి

**ఎస్ఐ షేక్ మస్తాన్ షరీఫ్**





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 29)**

ఉలవపాడు మండల పరిధిలోని రామాయపట్నం కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ స్టేషన్ సీఐ జి.శివన్నారాయణ ఆదేశాల మేరకు, ఎస్సై షేక్. మస్తాన్ షరీఫ్, హెూంగార్డ్ కె. మస్తానయ్య తో కలసి దేవళం పల్లెపాలెం గ్రామంలో సోమవారం నైట్ ఆల్ట్ (పల్లె నిద్ర) చేసి గ్రామ కాపులతో, గ్రామ ప్రజలతో సమావేశమయ్యాయి. సముద్ర తీర ప్రాంత గ్రామాలలో కొత్త వ్యక్తుల కదలికలు గమనిస్తూ ఉండాలన్నారు. అనుమానాస్పద సమాచారం తెలిస్తే వెంటనే టోల్ ఫ్రీ నంబర్1093 కి , అదేవిధంగా రామాయపట్నం సీఎస్ పిఎస్ కి తెలియజేయాలని తెలిపారు. దేశ భద్రత దృష్ట్యా సముద్రం మార్గం ద్వారా మన దేశంలోకి టెర్రరిస్టులు, ఉగ్రవాదుల వంటి యాంటీ నేషనల్ ఎలిమెంట్ ప్రవేశించకుండా, అక్రమ రవాణా, స్మగ్లింగ్ వంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరగకుండా నివారించడానికి, మత్స్యకారులు, కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ వారికి సహకరించాలని తెలిపారు.

## మండవ హరిప్రసాద్, సంధిరెడ్డి రమేష్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన పోతినేని శ్రీనివాసరావు, (పి.యస్.ఆర్), మండల నాయకులు

**(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, జులై 29)**



మద్దిపాడు మండలం పెద్ద కొత్తపల్లి సొసైటీ పర్సన్ ఇంచార్జి, సొసైటీ డైరెక్టర్‌గా మండవ హరిప్రసాద్, సంధిరెడ్డి



రమేష్‌రెడ్డి ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. మద్దిపాడు మండల తెలుగు యువత మాజీ అధ్యక్షుడు పోతినేని శ్రీనివాసరావు (పి.యస్.ఆర్), మద్దిపాడు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉప్పుగుండూరు నాగేశ్వరావు, జనరల్ సెక్రెటరీ మందపల్లి శ్రీనివాసరావు, సొసైటీ మాజీ అధ్యక్షులు గట్టినేని అయ్యాన్న, మాజీ సొసైటీ అధ్యక్షుడు దుంపా కృష్ణమోహన్‌రెడ్డి, నల్లూరి శ్రీనివాసరావు, దుగ్గినేని నరసింహారావు, గడ్డం రవి, రామకృష్ణ, రాయపాటి శ్రీనివాసరావు, సుబ్బారావు, శివకృష్ణ, దాసరి రమేష్, పోలవర ప్రసాద్, కొత్తపల్లి గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హిందువులుగా పుట్టడం మన అదృష్టం

**హిందుత్వాన్ని కాపాడడం మనందరి బాధ్యత**

**బండ్రెడ్డి రజిని**



**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జులై 29)**

బాపట్ల పట్టణంలో పోలేరమ్మ గుడి దగ్గర బండ్రెడ్డి రజని శ్రావణమాసం మంగళవారం మహిళలకు పసుపు, కుంకుమ పండు తాంబూలం తో కుంకుమ బరెణలు ఇవ్వటం జరిగింది. అలాగే భక్తులు అందరూ కూడా లలిత సహస్ర నామం చదవడం జరిగింది. అనంతరం రజని మాట్లాడుతూ హిందువులుగా పుట్టడం మన అదృష్టమని హిందుత్వాన్ని కాపాడడం మన బాధ్యతని ప్రతి ఒక్కరూ మన పూజా విధానాలు పాటించి మన ఇష్టదైవాలను పూజించుకొని హిందూ ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉన్నదని సమాజ సేవకురాలు విశ్వహిందూ పరిషత్ సభ్యురాలు బండ్రెడ్డి రజిని అన్నారు అమ్మవారి ఆశీసులు అందరి మీద ఉండాలని అందరం కలిసి కార్యక్రమం లు చేసుకోవాలని అందరు బాగుండాలి అందులో మనం ఉండాలి అని అన్నారు.

## సౌర విద్యుత్తు పై క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో అతిథి ఉపన్యాసం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 29)

ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈఈఈ, ఈసీఈ విద్యార్థులకు ప్రత్యేక అతిథి ఉపన్యాసం నిర్వహించారు. వివిధ రాష్ట్రాల్లో పవర్ ఇంజనీరింగ్



విభాగంలో ఇంజనీర్ గా పనిచేసిన రాధాకృష్ణ దేసురాజు విద్యార్థులకు సోలార్ విద్యుత్తు వినియోగం తదితర అంశాలపై ఉపన్యాసం ఇచ్చారు. భవిష్యత్తు మొత్తం ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ దే అని అన్నారు. ఈవీ కార్లు, మోటార్లు తదితర కొత్త ఆవిష్కరణలకు ఆదరణ వస్తుందని అన్నారు. విద్యార్థులంతా అవగాహనతో చదివితే అద్భుతాలు సృష్టించవచ్చిన ఆయన చెప్పారు. సౌర విద్యుత్తు వినియోగం కూడా పెరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు ఇంట్లో సౌర విద్యుత్తు పెట్టుకుంటున్నారని, ఇంకా ఎక్కువగా పెట్టుకోవడం వల్ల భవిష్యత్తులో విద్యుత్తు నిల్వలు తగ్గిపోకుండా ఉంటాయని ఆయన అన్నారు. ఇంతమంది విద్యార్థులు ఈసీఈ, ఈఈఈ విభాగాల్లో ఉండటం చాలా ఆనందంగా ఉందని అన్నారు. రాధాకృష్ణ గారు చాలా అనుభవజ్ఞులు అని, వివిధ గొప్ప విభాగాల్లో పనిచేసిన వ్యక్తి అని విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీగాయత్రి దేవి కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వై.వి. హనుమంతరావు, డీన్ అకడమిక్స్ డాక్టర్ సత్య మెహర్, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ మౌళి చంద్ర, డీన్ ఐక్యూఏసీ డాక్టర్ వెంకట ప్రశాంత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, నైతిక విలువలు గురించి ప్రత్యేక అవగాహన

### తరగతులు నిర్వహించిన పొదిలి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు





(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 29)

పొదిలి లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి డిగ్రీ కళాశాల నందు విద్యార్థులకు పొదిలి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు విద్యార్థుల భవిష్యత్ గురించి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాకునూరి యల్లమందారెడ్డి, కన్వీనర్ కల్లం వెంకట సుబ్బారెడ్డి, గౌరవ ఛైర్మన్ మువ్వల పార్థసారథి, జి శ్రీనివాసులు,ప్రిన్సిపాల్ పి నాగేశ్వరరావు ,అధ్యాపకులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం పై అవగాహన




(షణ్ముఖ వెలుగు, నూజెండ్ల, జులై 29)

గ్రామీణ ప్రాంత మహిళలకు పౌష్టికాహారం పై అవగాహన కల్పించడం చాలా ముఖ్యమని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరు ఉమాదేవి అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, డ్వాక్రా మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా మహిళలు ఆరోగ్యంగా ఉండడంతో పాటు వివిధ వ్యాధుల నుండి తమను తాము రక్షించుకోగలరని తెలిపారు. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందని గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు పౌష్టికాహారం చాలా ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి దీపికా మంజూష, ఏపీఎం ఇందిరా, అంగన్వాడి సూపర్వైజర్లు విన్యాసమ్మ, శివలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై పోలీసుల అవగాహన













(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 29)

విద్యార్థులకు గుడ్ టచ్ , బ్యాడ్ టచ్, పోక్సో చట్టాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలు, ఈవ్ టీజింగ్ లపై విస్తృత ప్రకాశం జిల్లా పోలీసులు అవగాహన కల్పించారు. ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ అధికారులు, సిబ్బంది మంగళవారం పలు పాఠశాలలు , కళాశాలల్లో విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పోక్సో చట్టాలు, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, డయల్ 100, 112 సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.విద్యార్థినులకు గుడ్ టచ్ , బ్యాడ్ టచ్ మధ్య తేడా, స్వీయ రక్షణ పద్ధతులు, ఈవ్ టీజింగ్, ప్రేమ పేరుతో మోసాలు, మహిళలపై జరిగే నేరాలపై మరియు చట్టాలపై, సమాజంలో ఆడపిల్లలు, మహిళలు, యువత ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చిస్తూ, బంగారు భవిష్యత్తు కోసం ఏవిధంగా ప్రవర్తించాలనే అంశాల గురించి వివరించారు. సైబర్ నేరాల విషయంలో ి ఫేక్ ఎస్ఎంఎస్‌లు, ఓటీపీలు, మోసాలు, బ్యాంకు పేరుతో వచ్చే ఫోన్ కాల్స్, వాట్సప్ ఫేక్ లింకులు, ఫేక్ లోన్ యాప్స్, కేవైసీ మోసాలు, డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలు వంటి వాటి గురించి వివరించారు. ఒకవేళ సైబర్ క్రైమ్ లో బాధితులయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఫిర్యాదు చేసి తగిన వివరాలు తెలపాలన్నారు. కళాశాలల్లో విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విద్యను, భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. డ్రగ్స్ కేసుల్లో పట్టుబడితే భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు కోల్పోయే అవకాశం ఉందని గుర్తు చేశారు. రోడ్డు భద్రత విషయాల్లో హెల్మెట్, సీటు బెల్ట్ ధరించడం, మైనర్లు వాహనాలు నడపకూడదని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని వివరించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా డయల్ 100, 112 కి కాల్ చేయడం ద్వారా పోలీసుల సహాయం పొందవచ్చని సూచించారు.

## పేదరికం లేని సమాజాన్ని ఏర్పాటు చేసే ఉద్దేశమే పీ4



### పీ4 కార్యక్రమంలో ప్రవీణ్ భాగస్వామ్యం కావడం ఎంతో సంతోషం

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

### ఆర్థికంగా స్థిరపడిన ప్రతి ఒక్కరూ పి4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలి

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పిలుపు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూలై 29)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనతో, పేదరికం లేని సమాజాన్ని ఏర్పాటు చేసే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం పి 4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ భాగస్వామ్యం) కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు.. అట్టడుగున కుటుంబాలను పైకి తీసుకురావడం పి 4 ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా కందుకూరు పట్టణానికి చెందిన కాకుమాని ప్రవీణ్ కుమార్ 5 మంది నిరుపేదలకు రూ.2000ల ఆర్థిక సాయాన్ని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొంతమంది పేదలకు ప్రభుత్వ పథకాలు అందుతున్నప్పటికీ కొన్ని ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న తరుణంలో పేదరిక నిర్మూలన ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పీ4కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. ఈ పిలుపునకు స్పందించిన కాకుమాను ప్రవీణ్ కుమార్ 5గురు పేదలకు ఒక సంవత్సరం పాటు ప్రతినెల ఆర్థిక సాయం అందించడం శుభ పరిణామం అని అన్నారు. నియోజకవర్గంలో ఆర్థికంగా స్థిరపడిన ప్రతి ఒక్కరూ, విదేశాలలో ఉండే ఎన్నారైలు పీ4కార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిలుపుతో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచనల మేరకు తన పెళ్లిరోజు సందర్భంగా డబ్బులు వృథా చేయకుండా పేదలకు ఒక సంవత్సరం పాటు ప్రతినెల సాయం అందజేస్తానని తెలిపారు. అదేవిధంగా పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా గుడ్డ సంచులను పంపిణీ చేశారు. ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి, కాకుమాని ప్రవీణ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ పీ4 కార్యక్రమంలో భాగస్వాములైన కాకుమాని ప్రవీణ్ ను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ఆర్యవైశ్య నాయకులు మురారిశెట్టి సుధీర్ కుమార్, చక్కా వెంకట కేశవరావు, కోటా కిషోర్ బాబు, కంకణాల వెంకటేశ్వర్లు, కోట వెంకట నరసింహం, కొత్తూరి సుధాకర్ రావు, ఇస్కాల మధు, ఇన్నమూరి శీను, ఓరుగంటి శివశంకర్, కొత్త నరేంద్ర, ముమ్మిడిశెట్టి శ్రీనివాసులు, రవ్వా శ్రీనివాసులు, కోట వెంకటేశ్వర్లు, వేమూరి సుధాకర్, మురారిశెట్టి వెంకటేశ్వర్లు, తదితర ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి

### ఇద్దరు లబ్ధిదారులకు రూ.1,09,032ల చెక్కుల పంపిణీ

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 29)

కందుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యమంత్రి సహాయ నిధి రూ.1,09,032ల గల 2 చెక్కులను లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకుని ఆర్థిక స్తోమత లేని నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కష్టాల్లో ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వంలో పేదల ఆరోగ్యం విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎంత పెద్ద మొత్తంలో నైనా ఖర్చు పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు. పెంట్రాల గ్రామానికి చెందిన నగర వీరనారాయణ రూ.59,032, కొత్తపేట గ్రామానికి చెందిన పులి శ్యామల రూ.50,000లు అందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ మాకు ఆరోగ్య విషయంలో ఇంత పెద్ద మొత్తంలో నిధులు విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కిలారి కొండయ్య, జాజుల కొండయ్య, పాల్గొన్నారు.





## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 29)

చేయి చేయి కలుపుదాం ఆపదలో ఉన్న వారిని ఆదుకుందాం అనే నినాదంతో మేక్ ఏ చేంజ్ సొసైటీ కందుకూరు వారి సహకారంతో మంగళవారం కందుకూరు మండలం వెంకటాద్రిపాలెం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నోటు పుస్తకములు, పలకలు, శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ వారు కూలింగ్ వాటర్ క్యాన్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ 1 అజయ్ బాబు, ఎంఈఓ 2 సుబ్బారెడ్డి, డాక్టర్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మేక్ ఏ చేంజ్ సొసైటీ ద్వారా ఎన్నో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వారికి అవసరమైన విద్యాసామాగ్రిని వారి సంస్థ ద్వారా అందిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ఎంతో తోడ్పడుతున్నారని,ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు పలకలు విద్యా సామాగ్రిని అందజేయటం ఎంతో మంచి కార్యక్రమం అని అన్నారు. ఇలాగే మేక్ ఏ చేంజ్ సొసైటీ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని వారిని అభినందించారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు, తదితరులు విద్యార్థులనుదేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మేక్ ఏ చేంజ్ సొసైటీ సభ్యులు డాక్టర్ రవ్వా శ్రీనివాసులు, పాఠశాల ఛైర్మన్ కాకుమాని శ్రీనివాసులు, గ్రామ పెద్దలు మేకల వెంకటేశ్వర్లు, ఘట్టమనేని శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పరమానందం, వెంకటరావు, శాంత కుమారి, ప్రమీల, హరిత, తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కోటేశ్వరరావుకి శుభాకాంక్షలు తెలిపిన టిడిపి సీనియర్ నాయకులు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 29)

లింగసముద్రం మండల తహశీల్దార్‌గా ఎం కోటేశ్వరరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మంగళవారం లింగసముద్రం తహసీల్దార్ కార్యాలయంలో పలువురు టిడిపి సీనియర్ నాయకులు తాసిల్దార్ ను దుశ్యాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. టిడిపి సీనియర్ నాయకులు వంకాయలపాటి మాల్యాద్రి, ఉన్నం వీరస్వామి, అడప రంగయ్య, మద్దెల రామారావు, నీలం బ్రహ్మారెడ్డి, అడపా నరసయ్య, పొంకం బ్రహ్మయ్య తదితరులు తాసిల్దారును ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# సమావేశానికి వచ్చేటప్పుడు అధికారులు పూర్తి సమాచారంతో రావాలి

**ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్**
**124 అంశాలతో కూడిన అజెండా**
**ఒకటి, రెండు మినహా**
**మిగిలిన అంశాలకు సభ్యుల ఆమోదం**













**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 29)**

ఒంగోలు నగర పాలక సంస్థ మేయర్ గంగాడ సుజాత అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎక్స్ అఫిషియో సభ్యులు ,ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు,సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్ కుమార్ తోపాటు కౌన్సిల్ సభ్యులు హాజరయ్యారు. మొత్తం 124 అంశాలతో కూడిన అజెండాను కౌన్సిల్ నందు ప్రవేశ పెట్టగా ఒకటి రెండు మినహా మిగిలిన అంశాలకు సభ్యులు అందరూ ఆమోదం వ్యక్తం తెలిపారు,అజెండా లోని కొన్ని అంశాలకు సంబంధించి కౌన్సిల్ సభ్యులు మున్సిపల్ అధికారులను వివరణ అడగగా అధికారుల నుంచి సమాధానం రావకపోవడం పట్ల నగర పాలక సంస్థ అధికారులపై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశానికి వచ్చేటప్పుడు అధికారులు పూర్తి సమాచారంతో రావాలని తెలియదా అంటూ వారిని సున్నితంగా హెచ్చరించారు,అజెండా నందు 113 అంశం అయిన ట్రంక్ రోడ్ విస్తరణ అంశం చర్చకు రాగా వైసీపీ సభ్యులు వాదనకు దిగారు,దుకాణాలు కోల్పోతున్న వారికి నష్ట పరిహారం కింద ఆర్ ఓ ఆర్ యాక్ట్ ద్వారా నష్ట పరిహారం చెల్లించి వారికి ప్రత్యామ్యం చూపిన తరువాత రోడ్ విస్తరణ పనులు చేపట్టాలని డిమాండ్ చేయగా ఎమ్మెల్యే స్పందిస్తూ గత ప్రభుత్వంలో కొత్తపట్నం నందు అక్కడి దుకాణాలకు ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా వాటిని తొలగించారని గుర్తు చేశారు,ప్రస్తుతం తాము ట్రంక్ రోడ్ వ్యాపారులతో అనేక మార్లు చర్చలు జరిపామని వారి నుంచి సానుకూల నిర్ణయం తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు,ట్రంక్ రోడ్ విస్తరణలో ఎవరికి ఇబ్బందులు లేకుండా చూస్తామని దుకాణాలు కోల్పోయినవారికి ప్రత్యామ్నాయ స్థలంలో దుకాణాలు నిర్మించి ఇవ్వడంతో పాటు టిడిఆర్ బాండ్లు అందిస్తామని పేర్కొన్నారు,నగర అభివృద్ధికి అందరూ కలసి రావాలని ఆయన కోరారు. మహనీయుల విగ్రహాలను తొలగించవద్దు అంటూ కార్పొరేటర్ నీలంరాజు సరోజ కోరగా విగ్రహాలను తొలగించమని వాటిని ట్రాఫిక్ కు ఇబ్బంది లేని ప్రదేశం లో ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే బదులిచ్చారు,దిన పై పత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన ఆయన వాస్తవాలను తెలుసుకొని వార్తలను ప్రచారం చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 విధానంలో కార్పొరేటర్లు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే దామచర్ల కోరారు,బిలో ప్రోవర్టీ కింద ఇప్పటికే 6000 మంది గుర్తించామని మరో 5000 మందిని గుర్తించే ప్రక్రియ జరుగుతుందని అన్నారు,వారికి అవసరమైన అన్ని పథకాలను అమలు చేసేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు తోపాటు మున్సిపల్ అధికారులు, కార్పొరేటర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉమ్మడి ప్రకాశం జిల్లా ఉత్తమ క్రీడాకారులకు పుట్టినిల్లు ఎమ్మెల్యే దామచర్ల

**ఒంగోలు క్రీడాకారులను అభినందించిన దామచర్ల జనార్ధన్‌రావు**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 29)**

ఉమ్మడి ప్రకాశం జిల్లా అన్ని రకాల క్రీడల్లో ఉత్తమ క్రీడాకారులకు పుట్టినిల్లు వంటిదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల. జనార్ధన్ రావు అన్నారు. మంగళవారం ఉదయం క్యాంపు కార్యాలయం వద్ద పెన్ కాక్ సిలాట్ ఆటలో విజేతలై, ఆయనను కలిసిన క్రీడాకారులను ఉద్దేశించి కాసేపు మాట్లాడారు. నిద్ర లేచి నప్పటి నుంచి మరలా నిద్ర పోయేంత వరకూ ప్రతి ఒక్కరూ వారివారి పనుల్లో ఎంతో బిజీగా ఉంటున్నారని, అయినప్పటికీ ప్రతి ఒక్కరికీ శారీరక వ్యాయామం ఎంతో అవసరం అన్నారు.

వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ శారీరక వ్యాయామాన్ని చేపట్టాలని, అందులో భాగంగా యోగా, వాకింగ్ తోపాటు ప్రతి రోజు వారికి కొంత సమయం పాటు ఇష్టమైన ఆటలో పాల్గొనడం ద్వారా మానసిక ఉల్లాసం కూడా పెరుగుతుందని అన్నారు. ఈ నెల 19,20వ తేదీలలో తమిళనాడు రాష్ట్రం లోని తిరుచురాపల్లి నగరం నందు ఉన్న కొంగునాడు ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన 6వ సౌత్ జోన్ పెన్ కాక్ సిలాట్ పోటీలు – 2025 నందు పాల్గొని విజేతలైన క్రీడాకారులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పెన్ కాక్ సిలాట్ అసోసియేషన్ డైరెక్టర్,ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యూకేషన్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఐ. దేవీ వర ప్రసాద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దామచర్లను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ పోటీలలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం తరుపున 110 మంది క్రీడాకారులు పాల్గొనగా, ఒంగోలుకు చెందిన క్రీడాకారులు ఓవరాల్ ఛాంపియన్ షిప్ నందు రెండో స్థానాన్ని సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనార్ధన్ రావును కలిసిన క్రీడాకారులలో బంగారు పతకాల విజేతలు వి. ముని శేఖర్ రెడ్డి, డి. శశిందర్ రెడ్డి, సయ్యద్ ఖాదర్ హుస్సేన్, కే. హేమంత్ రెడ్డి,కే. ప్రేమ్ కుమార్, పి. తరుణ్ కుమార్, డి. లీలావతి లతో పాటు సిల్వర్ పతక విజేతలు డి. కళావతి, కే. సాయిరామ్, డి. నాగేంద్ర బాబు తదితరులు ఉన్నారు. క్రీడాకారులను ఎమ్మెల్యే జనార్ధన్ రావు అభినందించిన కార్యక్రమంలో ఏ.పి.పెన్ కాక్ సిలాట్ అసోసియేషన్ డైరెక్టర్ డాక్టర్ ఐ. దేవీ వర ప్రసాద్, టిడిపి సీనియర్ నాయకులు పోతంశెట్టి దుర్గ, 44వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు వై. రామ కృష్ణ మూర్తి, ఏ.పి. పోలీస్ విభాగం పెన్ కాక్ సిలాట్ విభాగం హెడ్ కోచ్, సౌత్ జోన్ పెన్ కాక్ సిలాట్ ప్రధాన కార్యదర్శి పి. మనోజ్ సాయి, ప్రకాశం జిల్లా పెన్ కాక్ సిలాట్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ అడపాల. వెంకటేశ్వర్లు,44వ డివిజన్ టీడీపీ కార్యదర్శి డి. నారాయణ,73వ బూత్ కన్వీనర్ ఎస్. శ్రీనివాస్, 79వ బూత్ కన్వీనర్ వి. చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమం సిపిఐతోనే సాధ్యం

**సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు**

**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జులై 29)**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు కార్మికులంతా ఏకం కావాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు. స్థానిక సిపిఐ కొమెర వీరాస్వామి భవన్ లో మంగళవారం కేతావత్ రంగనాయకులు, షేక్ సైదా అధ్యక్షతన జరిగిన మాచర్ల ఏరియా 16వ మహాసభలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో బడుగు బలహీన వర్గాల సంక్షేమం కరువైందన్నారు. కార్పోరేట్ శక్తులకు దోచి పెట్టేందుకు మోడీ ప్రజలపై లక్షల కోట్లు పన్నుల రూపంలో భారాన్ని మోపుతున్నాడన్నారు. మోడీ చేతిలో సీఎం చంద్రబాబు, మాజీ సీఎం జగన్ కీలుబొమ్మలుగా మారారన్నారు. అనాదిగా వెనుకబడిన పల్నాడు ప్రాంతంపై సీఎం చంద్రబాబు దృష్టి సారించాలన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చినప్పుడే ప్రజలకు ప్రభుత్వాలపై విశ్వాసముంటుందన్నారు. పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్టు తెలిపారు. సిపిఐ కుటుంబ సభ్యులంతా ప్రజల పట్ల విశ్వాసంతో ఉంటూ, ప్రజా సమస్యలపై స్పందించాలన్నారు. కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన టిడ్కో ఇండ్లను లబ్ధిదారులకు ఇవ్వాలన్నారు. ఎంపీ లావు కృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణానికి కృషి చేయాలన్నారు. గుంటూరు, పల్నాడు జిల్లాల కార్యదర్శులు జంగాల అజయ్ కుమార్ మారుతి వరప్రసాదరావు మాట్లాడుతూ పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు.

పంటలకు మద్దతు ధర లభించకపోవడంతో రైతులు పొరుగు రాష్ట్రాలకు వలస వెళుతున్నారన్నారు. జీఎస్టీ, విద్యుత్తు చార్జీల పేరిట లక్షల కోట్లు ప్రజల నుండి వసూళ్లకు పాల్పడు తున్నారన్నారు.నాడు ప్రతిపక్షంలో స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించిన నేటి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ఇప్పుడు మోడీతో కుమ్మక్కవ్వడాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. యేటా 15% ఇంటి పన్నులు పెంచటంలో అర్థం లేదన్నారు. నిస్వార్థ పాలన కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా తోనే సాధ్యమన్నారు. సందర్భంగా వందలాది మంది కార్మికులతో చేపట్టిన ర్యాలీ, రైల్వే గేట్ నుండి పార్టీ కార్యాలయం వరకు సాగింది. ముందుగా పార్టీ కార్యాలయం ముందు సిపిఐ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏరియా కార్యదర్శిగా మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి, కమిటీని ప్రకటించారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు కాసా రాంబాబు, షేక్ హుస్సేన్, ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఉలవలపూడి రాము, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కొమెర వెంకట్రావు, ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు నర్రా రంగస్వామి, మాచర్ల, దుర్గి మండలాల కార్యదర్శులు ఎం బాబురావు, కాలా శివయ్య, ప్రజలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# కౌలు వివరాలు నమోదు చేసుకోండి





**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జులై 29)**

ఖరీఫ్ రవి సీజన్లో వేసే ప్రతి కౌలు రైతు మీ సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులకు మీరు వేసే పంటను తెలియజేసి గ్రామ రెవిన్యూ అధికారుల ద్వారా కౌలు ధ్రువీకరణ పత్రాలను పొందవచ్చని మంగళవారం వ్యవసాయ అధికారి వి రాము తెలిపారు. చెన్నిపాడు, బోగనంపాడు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు దీనిలో ధ్రువీకరణ పత్రం పొందినట్లయితే వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు విత్తనాలు, ఎరువులు ,దాన్యం అమ్ముకోవడానికి ప్రకృతి వ్యాపారి రిత్యాల వల్ల వచ్చే పంట నష్టం పంట పండక పోతే ఇన్సూరెన్స్ బ్యాంకు నుండి పంట రుణాలు, అన్నదాత సుఖీభవ వంటి పథకాలను పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి జై శివరామకృష్ణ, వ్యవసాయ సహాయకులు మస్తాన్, భాష, మౌలాలి పశువైద్య సహాయకులు పుల్లయ్య, గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు, మన్నేటికోట గ్రామాల్లో పొలం పిలుస్తుంది

**మండల వ్యవసాయ అధికారి డి విజయ్ కుమార్**





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 29)**

ఉలవపాడు మండల పరిధిలోని ఆత్మకూరు మరియు మన్నేటికోట రైతు సేవ కేంద్ర పరిధిలో మండల వ్యవసాయ అధికారి డి. విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులందరికీ ఖరీఫ్ లో పంటల యాజమాన్య పద్ధతులపై అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులైన రైతులందరూ తమ బ్యాంకు ఖాతాలకు ఆధార్‌తో (ఎన్‌పీసీఐ) మ్యాప్ చేపించుకోవాలని అన్నారు. మండలంలో 183 మంది రైతులకు మ్యాప్ కాలేధని, అలా మ్యాప్ కానీ రైతులందరి అన్నదాత సుఖీభవ పడదు అని తెలియజేశారు, రైతులందరూ తమ రైతు సేవా కేంద్రాలలో సంప్రదించాలని తెలిపారు. రైతులందరూ తమ పంటలను ఈ క్రాప్ తప్పని సరిగా చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుసేవా కేంద్ర సిబ్బంది అజయ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫాం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 29)**

ప్రకాశం జిల్లా కలెక్టర్ అన్సారియాను మంగళవారం కనిగిరి మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టర్ బాధ్యతలు చేపట్టి సంవత్సరం పుర్తయన సందర్భంగా కలిశారు.ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లడుతూ కనిగిరి పురపాలకసంఘం అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయింపు, రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల సమస్యలను పరిష్కరించారని తెలిపారు.కనిగిరి మునిసిపాలిటి అభివృద్ధి, మౌలిక వసతుల పెంచాలని కలెక్టర్ దృష్టికి తెలియ చేశానని తెలిపారు. అంశాలపై పూర్తిగా సానుకూలంగా స్పందించి త్వరలోనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి



(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, జులై 29)
పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ అన్నారు. మండలంలోని అన్ని పంచాయతీలలో గల ఎస్ డబ్ల్యూపిసిషెడ్లు వినియోగంలోనికి తీసుకురావాలని తెలిపారు. మండల కేంద్రంలో రహదారుల ఇరుపక్కల గల చెత్తను వెంటనే తొలగించాలని, రోడ్ల ప్రక్కన పేడ దెబ్బలను తొలగించేటట్లు చేయాలని పంచాయతీ కార్యదర్శికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ రావు, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ సుబ్బరామయ్య, క్లాప్ మిత్రాలు ఉన్నారు.

## ఘనంగా ముక్కు జయసింహారెడ్డి జన్మదిన వేడుకలు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 29)
కనిగిరి కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో ఘనంగా ముక్కు జయసింహారెడ్డి జన్మదిన వేడుకలు విద్యార్థినిలతో కలిసి కేక్ కట్ చేసారు టీడీపీ నాయకులు. సేవా భావంతో కేజీబీవీ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తనయుడు ముక్కు జయసింహారెడ్డి జన్మదిన వేడుకలు కనిగిరిలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో ఎంతో సేవా భావనతో నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా టీడీపీ శ్రేణులు, నాయకులు విద్యార్థినిలతో చేరి వారితో కలిసి కేక్ కట్ చేసి వేడుకలను ఆనందంగా జరిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిలతో పరస్పర శుభాకాంక్షలు పంచుకుంటూ, వారి విద్యాభ్యాసానికి ప్రోత్సాహం కలిగించేందుకు అవసరమైన స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. పెన్నులు, పెన్సిల్లు , ఎరేసర్ల, బాగ్స్ వంటి విద్యా సాధనాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు మాట్లాడుతూ విద్యార్థినుల మధ్య జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని కల్గించిందని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ విద్యాసంస్థలలో చదువుతున్న పేద విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి అవసరమైన స్టడీ మెటీరియల్ అందించామన్నారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎడ్ల బండ్ల లాగుడు పోటీల్లో గెలుపొందిన విజేతకి రూ.15,000 అందజేసిన పోతినేని శ్రీనివాసరావు





(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, జులై 29)
మండలంలోని వెల్లంపల్లి గ్రామంలో రెండు రోజులు పాటు సంతనూతలపాడు నియోజకవర్గ ఎడ్ల బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 30 జతలు ఎడ్లు పాల్గొన్నాయి. ఈ పోటీలకు మొదటి బహుమతి విజేత తాడిబోయిన శ్రీనివాసరావుకి, మద్దిపాడు మండల మాజీ తెలుగు యువత అధ్యక్షులు పోతినేని శ్రీనివాసరావు (పి.యస్.ఆర్) రూ.15,000 మొదటి బహుమతి అందజేశారు. కార్యక్రమంలో మద్దిపాడు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉప్పుగుండూరు నాగేశ్వరావు, జనరల్ సెక్రెటరీ మందపల్లి శ్రీనివాసులు, సొసైటీ మాజీ అధ్యక్షుడు గట్టినేని అయ్యాన్న, మాజీ సొసైటీ అధ్యక్షుడు దుంపా కృష్ణమోహన్ రెడ్డి, నల్లూరి శ్రీనివాసరావు, దుగ్గినేని నరసింహారావు, గడ్డం రవి, రామకృష్ణ, రాయపాటి శ్రీనివాసరావు, సుబ్బారావు, శివకృష్ణ, దాసరి రమేష్, పోలవర ప్రసాద్, కొత్తపల్లి గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుంకేసుల గ్రామం ఎస్సి పాలెంలో సుపరిపాలన తొలి అడుగు

## కార్యక్రమంలో వైపాలెం టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు







(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జులై 29)
మండలంలోని సుంకేసుల గ్రామం ఎస్సి పాలెంలో మాజీ ఎంపీపీ చంద్రగుంట్ల నాగేశ్వరావు, మాజీ సర్పంచ్ అనుముల ప్రసాద్, ఎంపిటీసీ భూతపాటి అబ్రావతి (సాల్మన్) ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైపాలెం టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఇంటింటికి తిరుగుతు సుపరిపాలన తొలి అడుగు కరపత్రాలు పంపిణి చేస్తు ప్రభుత్వం చేస్తున్న పలు కార్యక్రమాల వివరాలు ప్రజలకు వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత హయాంలో మాట్లాడినట్టుగా ఎలక్షన్ లో చెప్పినట్టుగా రాష్ట్రంలో టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, మహిళలకు హామీ ఇచ్చిన విధంగా ప్రజలకు చేకూరుస్తున్నామని ఆయన తెలిపారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా మెగా డిఎస్సి, ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమంది కి తల్లికి వందనం, 3 వేల నుండి 4 వేలకు పెన్షన్ పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్ లు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, అలాంటి ఎన్నో పథకాలు అమలు చేస్తున్న మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఎంతో రుణపడి ఉంటామని ఆయన అన్నారు. గ్రామంలో ఉన్న స్కూల్ పరిస్థితులు మరీ దరిద్రంగా ఉన్నాయని విద్యార్థులకు అసభ్యకరంగా రూములు ఉన్నాయని వాటి స్థితి గతులు ఆయనకు తెలియజేసిన వెంటనే మీకు గత కొద్దిరోజులలో స్కూల్స్ అన్ని కూడా త్వరలో అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. మరియు ముంపు గ్రామాల సమస్యల పై వెలిగొండ ప్రాజెక్ట్ త్వరలో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లు త్వరలో పరిస్కారం చూపుతామని అలాగే గజిట్ లో ఉన్న పేర్లు అన్ని పరిశీలించి ప్రతి ఒక్కరికి న్యాయం చేకూరుస్తామని అలాగే అధికారులతో మాట్లాడి అన్ని విధాలా అండగా ఉండి మాట్లాడుతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు, మండల కన్వీనర్ మెట్టు శ్రీనివాసరెడ్డి. మాజీ జెడ్పిటిసి గుమ్మ గంగరాజు యాదవ్. మాజీ మండల కన్వీనర్ గొట్టం శ్రీనివాసరెడ్డి. మండల పార్టీ యూత్ అధ్యక్షులు పాముల పోత్రాజు. నాయకులు కాశీ రావు, శ్రీనివాసులు, కాశయ్య, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కంది పంట సాగు చేయు రైతులు 31 తేదీలోపు ఇన్సూరెన్స్ చేయించుకోవాలి



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జులై 29)
మండలంలో ఖరీఫ్ సీజన్లో కంది పంట సాగు చేయు రైతులు ఈనెల 31వ తేదీలోపు మీసేవ లేదా గ్రామ సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్ వద్ద ఎకరానికి రూ.430 రూపాయలు చొప్పున ప్రీమియం చెల్లించి ఇన్సూరెన్స్ చేయించుకుంటే, భవిష్యత్తులో వర్షాభావ కారణాల వలన దిగుబడులు తగ్గినట్లయితే ఎకరానికి రూ.21,500 రూపాయల బీమా వర్తిస్తుందని మంగళవారం నాడు నందనవనం, ఉమ్మనపల్లి గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వనమా రవికుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఖరీఫ్ పంట నమోదు లో భాగంగా డిజిటల్ క్రాప్ సర్వే ప్రారంభించడం జరిగింది అని, రైతులందరూ తాము సాగు చేయుచున్న పంటల వివరాలను రైతు సేవా కేంద్ర సిబ్బందికి తప్పక తెలియచేసి పంట నమోదు చేయించుకోవాలన్నారు. క్షేత్ర పరిశీలనలో భాగంగా నిమ్మ తోటలను సందర్శించి నిమ్మలో గుర్తించిన నల్లి పురుగుల నివారణకు లీటరు నీటికి ఒక మిల్లీ లీటర్ ప్రాపర్ గైట్( ఓమైట్) చొప్పున ఆకులు బాగా తడిచేలాగా పిచికారి చేయాలన్నారు. అలాగే ఆకులు కాయలపై గమనించిన బ్యాక్టీరియా గజ్జి తెగులు నిర్మూలనకు తెగులు సోకిన కొమ్మలను కత్తిరించి, స్ట్రెప్టోసైక్లిన్ ఒక గ్రాము మరియు బ్లైటాక్స్ 30 గ్రాములను 10 లీటర్ల వంతున కలుపుకొని 20 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలన్నారు. మొక్కజొన్నలో నష్టాన్ని కలిగించే కత్తెర పురుగు మరియు కాండం తొలిచే పురుగు నివారణకు ఎకరానికి 80 గ్రాములు ఎమమెక్టిన్ బెంజోయేట్ లేదా 80 మిల్లీలీటర్ల క్లోరంట్రానిలిప్రోల్ మందును 200 లీటర్ల నీటితో కలిపి సుడులలో పడేవిధంగా పిచికారి చేయాలన్నారు. రైతులు ఏ పంటకు సంబంధించి అయినా పురుగులు లేదా తెగుళ్ల ముందును పిచికారి చేసే ముందు రైతు సేవ కేంద్ర సిబ్బందిని లేదా వ్యవసాయ అధికారిని సంప్రదించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నందనవనం గ్రామ సర్పంచ్ కృపారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు రామకృష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారి గోపికృష్ణ, రైతు సేవ కేంద్ర సిబ్బంది రవిరాజశేఖర్ నాగరాజు, రైతులు పాల్గొన్నారు.



## కరేడు గిరిజన మహిళలకు అండగా బీసీవై నలుగురి తరపున న్యాయ పోరాటం

### బెయిల్ మంజూరు చేసిన న్యాయస్థానం అధినేతకు మద్దతుగా కరేడు రైతుల హర్షద్వానాలు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 29)
"ప్రభుత్వ అణచివేత, అక్రమ కేసులకు బంధీలుగా ఉన్న కరేడు రైతులకు బీసీవై పార్టీ అధినేత మొదటి నుండి అండగా ఉన్న సంగతి తెలిసిందే.. తాజాగా అక్కడి గిరిజన మహిళలను పోలీసులు శనివారం అరెస్టు చేయగా, అధినేత ఆదేశాలతో బీసీవై పార్టీ న్యాయ విభాగం న్యాయవాది శ్రీనివాస్ యాదవ్ వెంటనే వారి తరపున రంగంలోకి దిగి బెయిల్ కోసం పిటిషన్ వేశారు.. ఈరోజు వారికి బెయిల్ మంజూరయింది. దీంతో కరేడు రైతులు, మహిళలు అధినేత రామచంద్ర యాదవ్ కు కృతజ్ఞతలు తెలుపుతూ, హర్షధ్వానాలు చేశారు.

## సీఆర్‌జెడ్ నిబంధనల ఉల్లంఘనలపై కఠిన చర్యలు

### కలెక్టర్ జె వెంకట మురళి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జులై 29)
బాపట్ల మండలం అడవిపాలెం వద్ద "సి మౌత్" ప్రాంతంలో తీరప్రాంత నియంత్రణ నిబంధనలను ఉల్లంఘించి జరిగిన ఆక్రమణపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి హెచ్చరించారు. ఫిర్యాదుల నేపథ్యంలో మంగళవారం కలెక్టరేట్‌లో సిమౌత్ జాయింట్ యాక్షన్ కమిటీతో సమావేశం నిర్వహించారు. ఇందులో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, ఇన్‌చార్జ్ జాయింట్ కలెక్టర్ జి.గంగాధర్ గౌడ్, ఆర్డీవో గ్లోరియ, డీఎస్పీ రామాంజనేయులు, ఎమ్మార్వో సలీమా, రెవెన్యూ, ఫిషరీస్, డ్రైనేజ్, పోలీస్, మైనింగ్, సీఆర్‌జెడ్ తదితర శాఖల అధికారులు, మత్స్యకార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. సి మౌత్‌ను ఎల్-ఆకారంలో పునరుద్ధరించేందుకు అవసరమైన విస్తీర్ణాన్ని గుర్తించేందుకు సంబంధిత శాఖలు సర్వే నిర్వహించి నివేదికను తక్షణమే సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. సీఆర్‌జెడ్ పరిధిని సూచిస్తూ ఏర్పాటుచేసిన జెండాలను తొలగించిన గుర్తు తెలియని వ్యక్తులపై విచారణ జరిపి, అలాగే నిబంధనలు ఉల్లంఘించిన ప్రైవేట్ వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. తీరప్రాంతాల్లో ప్రకృతి సమతుల్యతకు భంగం కలిగించే ఏవైనా అక్రమ నిర్మాణాలపై జిల్లా యంత్రాంగం తీవ్రంగా స్పందిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# చెత్త సేకరణ వాహనాలు ప్రారంభించిన ఎమ్మెల్యేలు దామచర్ల, విజయ్‌కుమార్







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 29)

నగరంలో చెత్త సేకరణ నిమిత్తం నగర పాలక సంస్థ కొనుగోలు చేసిన రెండు కంప్యాక్టర్ వాహనాలను ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్‌తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. కోటి 36 లక్షల రూపాయల విలువ కలిగిన కంప్యాక్టర్ వాహనాలను నగరంలో వివిధ ప్రాంతాలలో ఉన్న చెత్తను తొలగించేందుకు కొనుగోలు చేయడం జరిగిందని మేయర్ గంగాడ సుజాత తెలిపారు. గతంలో ఉన్న చెత్త సేకరణ వాహనాలను రాష్ట్ర ప్రభుత్వం తొలగించడంతో చెత్త సేకరణ ఇబ్బందిగా ఉన్న నేపథ్యంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఆదేశాల మేరకు వాహనాలను కొనుగోలు చేశామని కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు తెలియజేశారు. నగర సుందరీకరణలో భాగంగా దాతలు, స్వచ్ఛంద సంస్థల సహకారంలో ప్రధాన కూడలిలో పచ్చదనాన్ని పెంపొందించడం జరుగుతుందని



అన్నారు. అందులో భాగంగా గుంటూరు రోడ్ జంక్షన్, కిమ్స్ హాస్పిటల్ జంక్షన్,సంఘమిత్ర బైపాస్ జంక్షన్ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. డిసెంబర్ నాటికి నగరం కొత్త శోభను సంతరించుకుంటుందని ఆయన ఆశాభావ వ్యక్తం చేశారు.నగర పార్టీ అధ్యక్షుడు బండారు మదన్, బొడ్డపాటి వెంకట్, కార్పొరేటర్ తిప్పరపల్లి రవితేజ, పాలపర్తి లక్ష్మీనారాయణ, చింతపల్లి గోపి, వేమూరి మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక రంగ అభివృద్ధి పై మాగుంట ప్రశ్న



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 29)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ప్రకాశం జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి గుర్తించిన ప్రదేశాలు, ప్రాజెక్టుల మంజూరు, గత 5 సం.లో నిధుల కేటాయింపు ఖర్చు, ప్రైవేటు వాటాదారుల సహకారం, స్థానికుల జీవనోపాధి పెంపుకు ప్రభుత్వ చర్యల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఆయన అడిగిన ప్రశ్నకు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెఖావత్ సమాధానమిచ్చారు. ప్రధానంగా పర్యాటక రంగ అభివృద్ధి రాష్ట్రాల అంశమని, రాష్ట్రాల ప్రతిపాదనలపై మౌలిక తదితర సదుపాయాలకు పలు పథకాల ద్వారా కేంద్ర పర్యాయాటక మంత్రిత్వ శాఖ ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండు స్వదేశ్ దర్శన్ పథకాల క్రింద కాకినాడ, హోప్ ఐలాండ్, కోరింగ వన్యప్రాణుల సంరక్షణ కేంద్రం, యానాం, కోటిపల్లికి రూ.67.83 కోట్లు, నెల్లూరు పులికాట్ సరస్సు, ఉబ్బలమడుగు వాటర్ ఫాల్స్, నేలపట్టు, కొత్తకోడూరు, మైపాడు, రామతీర్థం, ఇస్కపల్లికి రూ.49.55 కోట్లు , బుద్దిస్ట్ సర్క్యూట్, బావికొండ, బోజ్జనకొండ, అమరావతి, అనుపుకి రూ.30.32 కోట్లు, సూర్యలంక బీచ్ కి రూ.9.7 కోట్లు, అరకుకు రూ.2.99 కోట్లు, చాలెంజెడ్ బేస్డ్ డెస్టినేషన్ డెవలప్మెంట్ పథకం క్రింద ఆహోబిలానికి రూ2.50 కోట్లు, నాగార్జున సాగర్ బుద్దిస్ట్ హెరిటేజ్ కి రూ.2.50 కోట్లు, కాపిటల్ ఇన్వెస్ట్మెంట్ పథకం క్రింద గండికోటకు మరియు రాజమహేంద్రవరం అఖండ గోదావరికి రూ.113.75 కోట్లు, అమరావతి పట్టణానికి రూ.27.77 కోట్లు, శ్రీశైలం దేవస్థానానికి రూ.43.08 కోట్లు, సింహాచల శ్రీ వారాహి లక్ష్మి నరసింహస్వామి దేవస్థానానికి రూ.27.37 కోట్లు విడుదల కాగా, అన్నవరం దేవస్థానానికి రూ. 25.33 కోట్లు మంజూరైందని తెలిపారు. గిరిజన ప్రాంతాలలో పర్యాటక అభివృద్ధికి అక్కడ స్థానికుల కుటుంబాలలో పర్యాటకులకు వసతి తదితర సౌకర్యాల ఏర్పాటుకు ప్రతిపాదనలను పంపుటకు ఇటీవల కేంద్రం రాష్ట్రాలకు మార్గదర్శకాలను ఇచ్చిందని కేంద్ర మంత్రి తెలియజేశారు.

# పాఠశాలల ఆకస్మిక తనిఖీ



(షణ్ముఖ వెలుగు, మద్దిపూడి, జులై 29)

విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని వేమవరం, గార్లపేట, పాఠశాలలను మండల విద్యా శాఖ అధికారులు ఈ వివి రంగయ్య, ఉయ్యాల శ్రీనివాసులు ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల వర్క్ బుక్కులు, టెస్ట్ బుక్కులు, పాఠశాల రికార్డులు పరిశీలించరు. మధ్యాహ్న భోజన పథకాలను పరిశీలించి, ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్నీ వసతులు ప్రభుత్వం కల్పిస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో మంచి ఉపాధ్యాయులు వున్నారని నాణ్యమైన విద్యా భోదన అందిస్తున్నామని విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు.

# ప్రధాన మంత్రి రాష్ట్రీయ కృషి వికాస యోజన రైతులకు శిక్షణా కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, జులై 29)

ఐనవోలు రైతు సేవా కేంద్రం పరిధిలోపాతచెరువుకొమ్మువారిపాలెం పంచాయితీ గ్రామంలో శ్రీమతి ఎం.శివకుమారి , డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, జిల్లా వనరుల కేంద్రం, నరసరావుపేట, పల్నాడు జిల్లా వారు ప్రధాన మంత్రి రాష్ట్రీయ కృషి వికాస యోజన 2025-26 ద్వారా రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన పంటలలో సిఫార్సు చేయబడిన కలుపు మందులు మరియు మోతాదు వివరాలు, జీవన ఎరువులు వ్యవసాయంలో వాటి ప్రాముఖ్యత, పంట అవశేషాలా యాజమాన్యం మరియు నేల ఆరోగ్య పరిరక్షణ, ట్రైకోడెర్మా విరిడి వాడకం, పంటలలో విత్తన శుద్ధి వలన ఉపయోగాలు, మిరప పంటను కొత్తగా ఆశిస్తున్న నల్ల తామర పురుగు మరియు యాజమాన్య పద్ధతులు, మిరపలో రసం పీల్చు పురుగులు మరియు తెగుళ్ళు వాటి యాజమాన్యం, ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో వివిధ పంటల సాగులో పాటించవలసిన విధానాలు, వేప సంబంధిత మందుల వాడకం, ఉపయోగాలు, పంట పొలాలలో జిగురు అట్టలు వాడకం, పల్నాడు జిల్లాలో పంటల భీమా వర్తించు పంటలకు ప్రీమియం డబ్బు విలువ మొత్తం మరియు పంటల భీమా ప్రీమియం చెల్లించు విధానము గురించి రైతులకు తెలియచేశారు. మిరప, కంది, వరి పంటలలో అధిక దిగుబడులు సాధించటానికి రైతులు పాటించవలసిన యాజమాన్య పద్ధతులు గురించి తెలియచేశారు. కంది పంటలో వెర్రి తెగులు నివారణ కోసం ముందుగా చేపట్టవలసిన చర్యలు గురించి తెలియచేసారు. అనంతరం రైతులకు పోటాషియం సొల్యూబిలైజింగ్ బాక్టీరియా జీవన ఎరువును రైతులకు ఉచితంగా ఇచ్చి, పంటలలో వాడు విధానం గురించి తెలియచేసారు. రైతులకు వ్యవసాయానికి సంబంధించిన తెలుగులో ముద్రించిన సమాచార పుస్తకాలను అందచేశారు. అనంతరం ఐనవోలు గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి ఎం అరుణ, నూజండ్ల మండల వ్యవసాయ అధికారి ఏ ఆంజనేయులు నాయక్ , ఐనవోలు, చింతలచెరువు, ముక్కెళ్లపాడు గ్రామ వ్యవసాయ సహాయకులు కె ప్రవల్లిక, జి మణికంఠ, వై గోపి, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.



## డివిజన్‌లో ఉన్న సమస్యలు పట్టించుకోవడం లేదు

### జనసేన పార్టీకి చెందిన కార్పొరేటర్ మలగా రమేష్






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 29)

ఒంగోలు మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో జనసేన నాయకులు మలగా రమేష్ మాట్లాడుతూ కూటమిలో ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్న తమకు తగిన గుర్తింపు ఇవ్వడంతో పాటు, తమ డివిజన్‌లో సమస్యలను నగర పాలక సంస్థ అధికారులు పట్టించుకోవడం లేదంటూ జనసేన పార్టీకి చెందిన కార్పొరేటర్ మలగా రమేష్ కౌన్సిల్ సమావేశంలో అభ్యంతర వ్యక్తం చేయగా దానిని ఎమ్మెల్యే దామచర్ల ఖండించారు. ప్రభుత్వ ఆదేశాలానుసారం జనసేన జిల్లా అధ్యక్షునితో ప్రభుత్వానికి చెందిన ప్రతి కార్యక్రమం పై చర్చిందడం జరుగుతుందన్నారు. మీకు ఏమైనా సమస్య ఉంటే మీ జిల్లా అధ్యక్షుని వద్దకు వెళ్ళి చర్చించుకోవాలని జనసేన కార్పొరేటర్లు పరోక్షంగా ఆయన హెచ్చరించారు. తమకు కూటమిలో ఉన్న టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు ఒక్కటే అని అందరిని కలుపుకొని పనిచేయడమే లక్ష్యంగా ముందుకు నడుస్తున్నాం అని అన్నారు. పవన్ కళ్యాణ్ ఫ్లెక్సీలను తాము తొలగించామంటూ లేని పోనీ ఆరోపణలు చేశారని తమకి ఫ్లెక్సీలను తొలగించాల్సిన అవసరం లేదని జనసేన కార్పొరేటర్ సభ్యులకు ఆయన ఘాటుగా బదులిచ్చారు. కార్పొరేషన్ అధికారులు చేసిన తప్పిదాన్ని తాము చేసినట్టుగా వక్రీకరించారన్నారు. అటువంటి పనులు మార్చుకోవాలని హెచ్చరించారు.

## గుర్రపుశాల, తమ్మడపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జులై 29)

మండలంలోని గుర్రపుశాల,తమ్మడపల్లి గ్రామాలలోని గ్రామ రైతు సేవ కేంద్రం నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆయా గ్రామాల్లో ఉన్న రైతు సోదరులతో కలిసి ప్రస్తుతం సాగు చేస్తున్న పత్తి పంటలను క్షేత్రస్థాయిలో సందర్శించి మండల వ్యవసాయ అధికారి కె నీరజ మాట్లాడారు. రైతులు నాటుకునే విత్తనాలు తప్పక విత్తన శుద్ధి చేసుకోవాలని తెలిపారు. ఒక కేజీ కంది విత్తనాలకు మ్యాన్కోజిబ్-2జితో విత్తన శుద్ధి చేసి చూపించారు. కంది పంటకు కంచి పంటగా జొన్నలు నాటుకోవాలన్నారు. పత్తిలో గులాబీ రంగు పురుగులు రాకుండా లింగాకర్షణ బుట్టలు పెట్టి ముందు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం కంది విత్తనాల చిరు సంచులు ఉచితంగా పంపిణీ చేశారు. ప్రభుత్వ పథకాలు వివరించారు. ఈనెల 31వ తేదీలోగా పంట భీమ చేసుకోవచ్చని చెప్పారు. సాగు చేసిన ప్రతి పంటను ఈ పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో డి ధనేశ్వర్ నాయక్ సిబ్బంది గిరిబాబు డి హనుమా నాయక్, రైతులు పాల్గొన్నారు.